జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 | సంపుటి : 15 | సంచిక : 180 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఉగాదికి పీ4 విధానం




**అట్టడుగు ప్రజలకు సంపన్న కుటుంబాల తోడ్పాటు**

**ఆగస్టు కల్లా 5 లక్షల కుటుంబాల ధృవీకరణ పూర్తి**

**ముందుగా నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు.. అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాజ్యోతి అమరావతి

అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తు న్న పీ4 కార్యక్రమానికి ఉగాది నుంచి శ్రీకారం చుడుతోంది. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ4 విధానాన్ని ప్రవేశ పెడుతోంది. రాష్ట్ర ప్రభు త్వం ప్రస్తుతం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలకు అదనం గా ఈ కార్యక్రమం ద్వారా అట్ట డుగున ఉన్న వారికి మరింత చేయూతను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. దీనికి సంబంధించి 'పీ4, ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' పైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గురువారం ఉండ వల్లి నివాసంలో శాఖపరమైన సమావేశాన్ని నిర్వహించారు. సంపదలో పైవరుసలో ఉన్న కుటుంబాలు సమజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలకు, మద్దతుగా నిలబడటమే పీ4 విధానం యొక్క ముఖ్య ఉద్దేశం కావాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకు నిర్మాణాత్మక, స్థిరమ్మైన విధానం ఉండాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీ4 విధానం ఈ ఉగాది నాటికి కార్యరూపం దాల్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటగా రాష్ట్రంలోని 4 గ్రామాల్లో పీ4 విధానాన్ని - మిగతా3లో




# మైతీలు వెనక్కి తగ్గారా ?

- మణిపూర్ గవర్నర్‌కు ఆయుధాలు అప్పగింత !
- మణిపూర్‌లో కొన్నాళ్లుగా రెండు తెగల మధ్య ఘర్షణ చోటుచేసుకుంటున్న విషయం తెలిసింది
- రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో 104 తుపాకులను, మందుగుండు సామాగ్రిని ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు తెలుస్తోంది.
- గవర్నర్ భల్లాకు అరంబై తెంగోల్ ఓ మెమోరండంను సమర్పించింది
- మెజారిటీ మైతీ వర్గానికి ఎస్టీ స్టాటస్ ఇవ్వాలని ఆ లేఖలో డిమాండ్




# పిల్లులకీ బర్డ్ ఫ్లూ.. నెక్స్ట్ మనుషులకేనా?

- పిల్లులలో ఏవియన్ ఇన్ఫ్లుఎంజా వైరస్ తొలి కేసు
- తాజాగా పిల్లికి బర్డ్ ఫ్లూ సోకిన కేసు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో వెలుగు చూసింది
- పిల్లులకు సోకిన ఈ వైరస్.. మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు

# ఏపీలో అతిపెద్ద కెరీర్ ఫెయిర్



- 49 టాప్ కంపెనీలు.. 10,000ం ఉద్యోగాలు
- విశాఖ గీతం యూనివర్సిటీలో మార్చి 5,6 తేదీల్లో కెరీర్ ఫెయిర్
- నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహణ
- 10వేల మంది యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు
- కెరీర్ ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేశ్

ప్రజాజ్యోతి ఇంటర్నెట్ డెస్క్:

విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో మార్చి 5, 6 తేదీల్లో నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహించనున్నారు. ఈ కెరీర్ ఫెయిర్‌లో ఐటీ, ఐటీఈఎస్ 49 కంపెనీలతో యువతీ, యువకులకు సుమారు 10వేల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. 2024, 2025లో ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాస్కామ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఉప్మిత్ సింగ్, - మిగతా3లో



# ప్రజలు, దేవుడు.. అంతా చూసున్నారు

**వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పోసాని భార్య కుసుమలతను ఫోన్‌లో పరామర్శించిన ఆయన.. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.**

**పోసాని కృష్ణమురళికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది**

**మేం అందరం మీకు తోడుగా ఉంటాం**


**పార్టీ తరఫున న్యాయ సహాయం అందిస్తాం**

ప్రజాజ్యోతి గుంటూరు

పోసాని కృష్ణమురళి అక్రమ అరెస్ట్‌ను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఖండించారు. పోసాని భార్య కుసుమలతను ఫోన్‌లో పరామర్శించిన ఆయన.. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. "ప్రజలు, దేవుడు అంతా చూస్తున్నారు. పోసాని కృష్ణమురళికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది. మేం అందరం మీకు తోడుగా ఉంటాం. పార్టీ తరఫున న్యాయ సహాయం అందిస్తాం. సీనియర్ న్యాయవాదులకు ఆ బాధ్యతలు అప్పగించాం. పొన్నవోలు సహా అందరినీ రాజంపేటకు పంపించాం. నాయకులందరినీ కోర్టు వద్దకు పంపించాం. ఈ కష్టకాలంలో మీరు ధైర్యంగా ఉండండి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ నిరంకుశ - మిగతా3లో

# ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలి

- ముగిసిన మహా కుంభమేళా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్
- పూజల్లో లోపం ఉంటే క్షమించాలని గంగామాతను ప్రార్థించిన మోదీ
- భారతీయుల ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందన్న ప్రధాని
- యూపీ ప్రభుత్వం, ప్రజలు ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేశారు







# పాకిస్థాన్‌కు అంత సీన్ లేదు

- ఐరాసా భేటీలో తేల్చిచెప్పిన భారత్
- కశ్మీర్‌లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందని పాక్ ప్రతినిధి వ్యాఖ్య
- ప్రజాస్వామ్యం విషయంలో ఇతరులకు చెప్పే స్థాయి పాక్ కు లేదన్న భారత రాయబారి
- ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ ఉపన్యాసాలు ఇస్తోందని పాక్‌పై ఫైర్

# అక్రమ నిర్మాణాలకు మార్గదర్శకాలు విడుదల

- అక్రమ నిర్మాణాలు, బ్యాంకు రుణాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ
- ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో తాజా మార్గదర్శకాలు జారీ
- నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలి
- అధికారులు ఎప్పటికప్పుడు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలని ఆదేశాలు




ప్రజాజ్యోతి అమరావతి

అనధికార, అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని రాష్ట్రాలకు ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో తాజా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. పురపాలక శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఆక్యుపేషన్ సర్టిఫికెట్‌పై భవన యజమానుల వద్ద అండర్ టేకింగ్ తీసుకోవాలి. ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఉంటేనే భవనాల్లోకి - మిగతా3లో

# పిల్లులకీ బర్డ్ ఫ్లూ.. నెక్స్ట్ మనుషులకేనా?

**భోపాల్ :** ఇప్పటికే యావత్ భారతదేశాన్ని బర్డ్ ఫ్లూ మహమ్మారి భయపెడుతుండగా.. ఇప్పుడు మరో అప్డేట్ వచ్చింది. ఈ వైరస్ కేవలం కోళ్లలోనే కాదు.. పిల్లులకూ వ్యాప్తిస్తోందని వైద్యులు నిర్ధారించారు. తాజాగా పిల్లికి బర్డ్ ఫ్లూ సోకిన కేసు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో వెలుగు చూసింది. పిల్లులలో ఏవియన్ ఇన్ఫ్లుఎంజా వైరస్ తొలి కేసు అని నిపుణులు చెబుతున్నారు. పిల్లులకు సోకిన ఈ వైరస్.. మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు పెరుగుతున్నాయి.

'%ఎ5చీ%1 క్లాసికల్‌గా ఏవియన్ వైరస్. కానీ కొన్ని ఉత్పరివర్తనలు ఇతర జంతువులు, పక్షుల్లో వ్యాప్తిం చెందడానికి అవకాశాన్ని కల్పిస్తాయి. కోవిడ్-19 మాదిరిగానే.. ఇది కూడా తన ఆకృతి మార్చుకునే అవకాశం ఉన్నందున ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి.' అని పలువురు నిపుణులు చెబుతున్నారు. అయితే, %ICAR-NIHSAD%, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ శాస్త్రవేత్తలు.. ఈ జనవరిలో నాగ్‌పూర్ సరిహద్దులో ఉన్న చింద్వారాలో పిల్లులకు బర్డ్ ఫ్లూ సోకిన కేసులను గుర్తించారు. గత సంవత్సరం డిసెంబర్‌లో కూడా కొన్ని పిల్లులు బర్డ్ ఫ్లూ తో మరిణించినట్లు చెబుతున్నారు. శాస్త్రీయ బృందం ఈ వైరస్ 2.3.2.1%ఝ% వంశానికి చెందినదిగా గుర్తించింది. ఇది భారతదేశం అంతటా పౌల్ట్రీలో వ్యాప్తికి కారణమైన %ఎ5చీ%1 కి చెందినదని పేర్కొన్నారు. ఈ వైరస్ సోకిన పిల్లులన్నింటిలో అధిక జ్వరం, ఆకలి లేకపోవడం, నీరసం వంటి లక్షణాలు కనిపించాయని, నమూనా సేకరించిన ఒకటి నుండి మూడు రోజుల్లోపు అవి చనిపోతాయని నిపుణుల అధ్యయనంలో పేర్కొన్నారు. పిల్లులలో కనిపించే వైరస్‌లో 27 ఉత్పరివర్తనలు గుర్తించారు. మానవులతో సహా పెంపుడు




జంతువులు, అడవి పక్షులు, క్షీరదాలపై నిఘా అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వైరస్ పక్షులతో పాటు.. జంతువుల్లోనూ విస్తరించడంతో జాగ్రత్త వహరించాల్సిన అవసరం ఉందన్నారు.

వైద్య నిపుణులు ఏమంటున్నారంటే..

'మానవులకు ఈ వైరస్ సోకడం చాలా అరుదు అయినప్పటికీ.. వైరస్ మనుషులకు, మనుషుకు మధ్య వ్యాప్తి చెందేందుకు అనువుగా ఉంటుందనే విషయాన్ని గుర్తించాలి. ప్రస్తుతానికి మనుషులకు ఈ వైరస్ వ్యాప్తి చెందనప్పటికీ.. వైరస్‌లో కొనసాగుతున్న మార్పుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం కనిపిస్తోంది.' అని వైరాలజిస్ట్‌లు చెబుతున్నారు. H5N1 మనుషులకు కొత్త. దానిని ఎదుర్కొనే రోగనిరోధక శక్తి మనుషులకు లేదు. ప్రస్తుతం పక్షుల నుంచి పక్షులకు వ్యాప్తి చెందుతున్న ఈ వైరస్.. మనుషుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందేలా పరిణామం చెందితే.. పరిస్థితి ఆందోళనకరంగా ఉంటుంది' అన్నారు.

# మైతీలు వెనక్కి తగ్గారా ?

**ఇంపాల్ :** మైతీ వర్గానికి చెందిన అరంబై తెంగోల్ సభ్యులు.. మణిపూర్ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు.. ఇవాళ ఆయుధాలను సరెండర్ చేశారు. ఈనెల 25వ తేదీన గవర్నర్ భల్లాతో జరిగిన మీటింగ్ తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. మణిపూర్‌లో కొన్నాళ్లుగా రెండు తెగల మధ్య ఘర్షణ చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. హింసాత్మకంగా మారిన ఆ ఘర్షణల్లో వందల సంఖ్యల జనం మరణించారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో 104 తుపాకులను, మందుగుండు సామాగ్రిని ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు తెలుస్తోంది. కంగ్‌పోక్పి, ఇంపాల్ ఈస్ట్, బిష్ణుపూర్, తౌబాల్, ఇంపాల్ వెస్ట్, కాక్‌చింగ్ జిల్లాల్లో ఆయుధాలను అప్పగించారు. ప్రభుత్వ దళాల నుంచి అక్రమంగా లూటీ చేసిన ఆయుధాలను వారం రోజుల్లోగా సరెండ్ చేయాలని ఫిబ్రవరి 20వ తేదీన రాష్ట్ర ప్రజల్ని గవర్నర్ కోరారు. ఈ నేపథ్యంలో అరంబై తెంగోల్ గ్రూపు సభ్యులు ఇవాళ ఆయుధాలను అప్పగించారు. ఆయుధాలను సరెండర్ చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం తెలిపింది. తమ షరతులకు అంగీకరిస్తే ఆయుధాలు సరెండర్ చేస్తామని మైతీ గ్రూపు




పేర్కొన్నది. ఆ సంస్థ పీఆర్వో రాబిన్ మాన్‌గంగ్ కవైరక్‌పార్.. గ్రూపు తరపున గవర్నర్‌ను కలిశారు. ఆయుధాల అప్పగింతకు గడవు వెల్లడించలేదు.

గవర్నర్ భల్లాకు అరంబై తెంగోల్ ఓ మెమోరండంను సమర్పించింది. మెజారిటీ మైతీ వర్గానికి ఎస్టీ స్టాటస్ ఇవ్వాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. మైతీ తెగలకు ఎస్టీ హోదా ఇవ్వాలన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ.. 2023 మే నెలలో మణిపూర్‌లో భారీ ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత ఆ రాష్ట్రంలో ఊచకోత ప్రారంభమైంది. కుక్కీ గిరిజనుల్ని నిర్దాక్షిణ్యంగా చంపినట్లు అరంబై తెంగోల్‌పై ఆరోపణలు వచ్చాయి. మణిపూర్‌లో హింస చోటుచేసుకున్న సమయంలో.. అరాచక శక్తులు .. పోలీసు స్టేషన్లు, ఔట్ పోస్టుల వద్ద ఉన్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. లూటీ అయిన ఆరు వేల ఆయుధాల్లో ఇప్పటి వరకు 2500 ఆయుధాలు మాత్రమే సరెండర్ చేశారు. రెండు వర్గాల హింసలో 260 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 60 వేల మంది నిరాశ్రయులయ్యారు. మైతీలు హిందూ కులస్థులు. వాళ్లు ఎక్కువ శాతం ఇంపాల్ లోయ ప్రాంతాల్లో నివసిస్తుంటారు. కుక్కీల్లో ఎక్కువ శాతం క్రైస్తవులు ఉన్నారు. వాళ్లు కొండల్లో జీవిస్తుంటారు. అయితే రెండు వర్గాల ప్రజల మధ్య ఇప్పుడు బలోపేతమైన బఫర్ జోన్లను ఏర్పాటు చేశారు

# ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలి

**న్యూఢిల్లీ:** మహా కుంభమేళా సందర్భంగా పూజల్లో ఏదైనా లోపం ఉంటే గంగా, యమునా, సరస్వతి మాతలు క్షమించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రార్థించారు. అలాగే, ఏర్పాట్ల విషయంలో లోపాలున్నా, భక్తులెవరైనా అసౌకర్యానికి గురైనా మన్నించాలని కోరారు. మహా శివరాత్రి పండుగ రోజున కుంభమేళా ముగిసింది. 45 రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో 66 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగిసిన నేపథ్యంలో నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. భారతీయుల ఐక్యతకు ఈ కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాల నుండి కూడా భక్తులు తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారని తెలిపారు. ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముగించడం సులువైన విషయం కాదని ఆయన అన్నారు. అన్ని సవాళ్లను అధిగమించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని ప్రశంసించారు. ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'మహా కుంభమేళా పరిపూర్ణమయ్యింది. ఏకత్వాన్ని చాటే ఈ మహాయజ్ఞం సుపంపన్నమయ్యింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా 140 కోట్ల దేశ ప్రజల ఆధ్యాత్మిక చింతనకు ఆలంబనగా నిలిచింది. ఇంతటి భారీ కార్యక్రమంలో తాము భక్తులకు సేవలు అందించడంలో విఫలమైతే క్షమాపణలు' అని ప్రధాని మోదీ మహాకుంభ్ ముగిసిన సందర్భంగా తన బ్లాగ్‌లో రాశారు.

**ఐక్యతకు ప్రతీక**

మహాకుంభ్‌కు సంబంధించి మోదీ ఈ బ్లాగ్‌లో పలు విషయాలు ప్రస్తావించారు. 2024, జనవరి 22న తాను అయోధ్యలోని రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో దేవుని భక్తితో కూడిన దేశభక్తి గురించి మాట్లాడానని బ్లాగ్ మొదట్లో ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో



జరిగిన మహా కుంభమేళాకు దేవుళ్లు, దేవతలు తరలివచ్చారు. సాధువులు, మహాత్ములు, పిల్లలు, వృద్ధులు, మహిళలు, పురుషులా ఇలా అందరూ కలసివచ్చారు. కుంభమేళా నేపథ్యంలో దేశంలోని చైతన్యశక్తిని మనమంతా చూశాం. ఈ మహా కుంభమేళా ఐక్యతకు ప్రతీక. ఈ పండుగ 140 కోట్ల దేశవాసుల నమ్మకానికి ఆలంబనగా నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు.

**ఆశ్చర్యపోయిన ప్రపంచం**

గత 45 రోజులుగా ప్రతిరోజూ, దేశంలోని ప్రతి మూల నుండి లక్షలాది మంది సంగమతీరం వైపు ఎలా కదులుతున్నారో చూశాను. గంగా, యమున, సరస్వతి నదుల సంగమంలో స్నానం చేస్తున్నప్పుడు ప్రతి భక్తునిలోనూ ఉత్సాహం శక్తి, విశ్వాసం తొణికిసలాడింది. ప్రయాగ్‌రాజ్ లో జరిగిన ఈ మహా కుంభమేళా ఆధునిక యుగంలోని విధాన నిపుణులకు ఒక కొత్త అధ్యయన అంశంగా మారింది. యావత్ ప్రపంచంలో ఇంత పెద్ద ఉత్సవం ఎక్కడా జరగనే లేదు. దీనికి సమానమైన ఉదాహరణ మరొకటి లేదు. ఒకే నది ఒడ్డున, త్రివేణి సంగమం తీరంలో కోట్లాది మంది స్నానం చేయడాన్ని చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. ఈ కోట్లాది మందికి అధికారిక ఆహ్వానం లేదు.. ముందస్తు సమాచారం కూడా లేదు. అయినా మహా కుంభమేళాకు తరలివచ్చారు. పవిత్ర సంగమంలో స్నానం చేసి గంగామాత ఆశీర్వాదాలు అందుకున్నారు. వీటికి సంబంధించిన దృశ్యాలను ఎప్పటికీ మరిచిపోలేను. సంతృప్తితో నిండిన ఆ భక్తుల ముఖాలే నిత్యం కనిపిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

**కొత్త రికార్డులు**

మహా కుంభమేళాలో స్నానం చేసేందుకు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నవారి సంఖ్య కొత్త రికార్డులను సృష్టించింది. కుంభమేళా నుండి తిరిగి వెళ్లినవారు వారితో పాటు ఈ పుణ్య జలాలను తమ ప్రాంతాలకు తీసుకువెళ్లి, లక్షలాది మంది చేత కుంభస్నానం చేయించారు. ఇది గత కొన్ని దశాబ్దాలలో ఇంతకు ముందెన్నడూ జరగని ఉదంతం. ప్రయాగ్‌రాజ్‌కు ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. అధికారులు మునుపటి కుంభమేళా అనుభవాల ఆధారంగా నూతన ప్రణాళికను రూపొందించారు. అమెరికా జనాభాకు దాదాపు రెట్టింపు జనాభా ఈ ఐక్యతా కుంభమేళాలో పాల్గొని స్నానాలు చేశారు.

**దేశంలోని ప్రతీ భక్తుడూ భాగస్వామి**

ఈ మహా కుంభమేళా భారతదేశ జాతీయ చైతన్యాన్ని బలోపేతం చేసింది. 144 ఏళ్ల తర్వాత జరిగిన ఈ మహా కుంభమేళా భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఇది అభివృద్ధి చెందిన భారతదేశం అందించిన సందేశంగా నిలిచింది. దేశంలోని ప్రతి భక్తుడు ఈ మహా యాగంలో భాగస్వామి అయ్యాడు. భారతదేశం అందించిన ఈ మరపురాని దృశ్యం కోట్లాది మందిలో ఆధ్యాత్మికతను పెంపొందించింది. నాడు బాలుడి రూపంలో శ్రీకృష్ణుడు తన తల్లి యశోదకు తన నోటిలో విశ్వాన్ని చూపించాడు. అదేవిధంగా ఈ మహా కుంభ్ ప్రపంచానికి భారతీయులు అపార శక్తి రూపాన్ని చూపింది.

## ఎడతెగని హిమపాతం.. స్కూళ్లు, కాలేజీలు మూసివేత




**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్‌ను హిమపాతం ఇంకా వీడటం లేదు. లాహౌల్ స్పితి జిల్లాలో ఎడతెగని రీతిలో భారీగా మంచు కురుస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో గత రెండు రోజుల నుంచి అడపాదడపా ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. భారీగా మంచు పడుతున్న నేపథ్యంలో లాహౌల్ స్పితి జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థలను మూసివేయాలని రాష్ట్ర విద్యాశాఖ అదేశాలు జారీ చేసింది. గడచిన మూడు రోజులుగా లాహౌల్ స్పితిలో హిమపాతం కురుస్తోంది. నేడు (గురువారం) సిమ్లాలో తేలికపాటి వర్షం కుర్తుస్తోంది. మీడియాకు అందిన సమాచారం ప్రకారం మనాలి సమీపంలోని ధుండిలో కొండచరియలు విరిగిపడిన కారణంగా, లేహ్ మనాలి హైవేను మూసివేశారు. దీంతో మనాలిలోని సోలాంగ్ వ్యాలీని దాటి ముందుకు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. అటల్ టన్నెల్ దక్షిణ, ఉత్తర పోర్టల్‌లలో రెండు అడుగుల ఎత్తున మంచు పేరుకుపోయింది. ఇటువంటి పరిస్థితిలో స్థానికులు తమ ఇళ్లలోనే ఉండాలని, బయటకు రావద్దని అధికారులు సూచించారు. ధర్మశాలలో భారీ వర్షం కారణంగా పోలీసు నియామక ప్రక్రియను మార్చి 9కి వాయిదా వేశారు. వాతావరణ శాఖ(%వీవ్వశీతీశ్రీశీస్త్రఱషశ్రీ ణవజూఘతీఎవత్%) తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోహ్తాంగ్ పాస్ వద్ద దాదాపు రెండున్నర అడుగుల మేరకు మంచు కురిసింది. ఈ కారణంగా ఫిబ్రవరి 19 నుండి లాహౌల్ స్పితికి హెచ్‌ఆర్‌టీసీ బస్సు సర్వీసులను నిరవధికంగా నిలిపివేశారు. ఫిబ్రవరి 26- 28 మధ్య భారీ వర్షాలు/హిమపాతం సంభవించే అవకాశం ఉన్నందున హిమాచల్ ప్రదేశ్‌లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

## పాకిస్థాన్‌కు అంత సీన్ లేదు



జమ్మూకశ్మీర్ లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందంటూ పాకిస్థాన్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి (ఐరాస) మానవ హక్కుల మండలి సమావేశంలో పాక్ ప్రతినిధి, ఆ దేశ మంత్రి అజం నజీర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆయన ఆరోపించారు. దీనిని తీవ్రంగా ఖండించిన భారత రాయబారి క్షితిజ్ త్యాగి.. ప్రజాస్వామ్యం విషయంలో భారత్ కు చెప్పేంత సీన్ పాక్ కు లేదని కొట్టిపారేశారు. అంతర్జాతీయ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ నీతి వాక్యాలు వల్లించడం మానుకోవాలని హితవు పలికారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాల వల్ల దశాబ్దాలుగా దెబ్బతిన్న జమ్మూకశ్మీర్, లద్దాఖ్ లలో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని క్షితిజ్ త్యాగి చెప్పారు. ఆ రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చిచెప్పారు. మానవ హక్కుల ఉల్లంఘనకు, మైనారిటీలపై వేధింపులకు పేరొందిన పాకిస్థాన్ ఈ విషయంలో ఉపన్యాసాలు ఇవ్వడం హాస్యాస్పదమని అన్నారు. భారత్ కే కాదు మరే దేశానికీ సలహాలు ఇచ్చే స్థాయి పాకిస్థాన్ కు లేదన్నారు. భారత్ పై అర్థంపర్థంలేని ఆరోపణలు చేయడం మానేసి తమ దేశంలో పరిస్థితిని చక్కదిద్దడంపై, ప్రజలకు సుపరిపాలన అందించడంపై దృష్టిపెట్టాలని త్యాగి హితవు పలికారు.

## అలాంటి వారిని ఉరితీయాలి.. పూణే దారుణంపై డిప్యూటీ సీఎంలు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్

**ముంబై:** మహారాష్ట్ర పూణేలోని ఓ పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో దారుణం జరిగింది. నిలిపి ఉన్న బస్సులో నిందితుడు.. యువతిపై దారుణానికి ఒడిగట్టాడు . ఈ దుర్ఘటనపై మహారాష్ట్ర అధికార శివసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ అధినేత డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌లు ఈ తరహా దారుణాలకు పాల్పడే నిందితుల్ని ఉరితీయాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. బస్సులో జరిగిన దుర్ఘటనపై మహారాష్ట్ర బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ తరుణంలో శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గానికి చెందిన పార్టీ నేతలు గురువారం స్వర్‌గేట్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన బాట పట్టారు. మహా ప్రభుత్వం మహిళల భద్రత కంటే ఉచితాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ తరుణంలో బస్సు దుర్ఘటనపై ఏక్‌నాథ్ షిండే స్పందించారు. పుణే ఘటన చాలా దురదృష్టకరం. నిందితులు ఎవరైనా ఉపేక్షించబోం. అలాంటి వారిని ఉరితీయాలి'అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు అజిత్ పవార్ సైతం దారుణంపై మీడియాతో మాట్లాడారు. స్వర్గేట్ బస్ స్టేషన్‌లో జరిగిన అత్యాచార ఘటన అత్యంత దురదృష్టకరం, బాధాకరం, అవమానకరమైనది. నిందితుడు చేసిన నేరం క్షమించరానిది. ఇలాంటి నేరస్తులకు మరణశిక్ష తప్ప మరొకటి ఉండదు. దారుణంపై సమాచారం అందుకున్న వెంటనే నిందితుల్ని అరెస్ట్ చేయాలని పూణే పోలీసు కమిషనర్‌ను ఆదేశించినట్లు చెప్పారు.

**ఇంటికి వెళ్లేందుకు.. బస్సు కోసం ఎదురు చూస్తూ**

పూణేలోని నిత్యం రద్దీగా ఉండే స్వర్గేట్ బస్టాండ్‌లో యువతిపై నిందితుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. సతారా జిల్లాలోని ఫల్తానా ప్రాంతానికి చెందిన యువతి మంగళవారం తెల్లవారుజామున పోలీస్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలో ఉన్న స్వర్గేట్ బస్టాండ్‌లో బస్సు కోసం వేచిచూస్తోంది. అసలే ఆలస్యం అవుతుంది. బస్సులు కనిపించడం లేదని యువతి ఆందోళనకు గురైంది. ఆ సమయంలో బాధితురాలికి సమీపంలో దత్తాత్రేయ రాందాస్ గాడే (36) కనిపించాడు. బస్సులు రాకపోకల గురించి ఆరా తీసింది. సమీపంలో ఓ ఉన్న బస్సును చూపిస్తూ.. ఆ బస్సు మీ ఊరు వెళుతుందని నమ్మించే ప్రయత్నించాడు. ప్లాట్‌ఫారమ్ మీదకు రావాల్సిన బస్సు ఆక్కడ ఎందుకు ఆగి ఉంది? ఆగి ఉంటే లైట్లు ఎందుకు ఆర్పేశారు? అని ఇలా ప్రశ్నించింది. దీంతో గాడే.. బస్సులో ప్రయాణికులు ఉన్నారని, అందరూ నిద్రలో ఉండడం వల్ల లైట్లు ఆర్పేశారు. కావాలంటే మీరే చూడండి అంటూ యువతిని నమ్మించాడు. గాడే మాటల్ని నమ్మిన యువతి బస్సు దగ్గరికి వెళ్లింది. ప్రయాణికులు ఉన్నారా? లేరా? అని చూసేందుకు బస్సు డోర్ ఓపెన్ చేసింది.

# ఉగాదికి పీ4 విధానం

-మొదటిపేజీ తరువాయి

పైలెట్ ప్రాజెక్టు గా అధికారులు రూపొందించారు. ఈ పైలెట్ ప్రాజెక్టుతో 5,869 కుటుంబాలకు లబ్ది పొందుతాయి. ఈ విధానం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను జీఎస్‌డబ్లుఎస్ డేటాబేస్, హౌస్‌హెూల్డ్ సర్వే, గ్రామసభ ధృవీకరణ ద్వారా గుర్తించడం జరుగుతోంది. 2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాలు మెట్ట భూమి ఉన్న భూయజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారిని, ఫోర్ వీలర్ వెహికల్ ఉన్నవారిని, 200 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న వారిని, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారిని, ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న కుటుంబాల వారిని ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. తద్వారా నిజంగా పేదరికంలో ఉన్నవారికి సాయం అందచేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలు పీ4కు అర్హులుగా ప్రాథమికంగా నిర్ధారించారు.

హౌస్ హెూల్డ్ సర్వే మొదటి దశ కింద రాష్ట్రంలో 10 జిల్లాల్లో ఫిబ్రవరి 20 నుంచి సర్వే జరుగుతోంది. ఇది మార్చి 2కి పూర్తవుతుంది. ఈ పది జిల్లాల్లో 52 లక్షల కుటుంబాలు ఉంటే 27 లక్షల కుటుంబాల సర్వే పూర్తయ్యింది. రెండో దశ కింద రాష్ట్రంలో మిగిలిన 16 జిల్లాల్లో హౌస్ హెూల్డ్ సర్వే మార్చి 8 నుంచి మొదలుపెట్టి మార్చి 18 నాటికి పూర్తి చేస్తారు. ఈ 16 జిల్లాల్లో 76 లక్షల కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. పేద కుటుంబాలకు ఇప్పటికే అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలకు అదనంగా వారి సాధికారత కోసం పి4 విధానం ద్వారా సాయం చేయనున్నారు. ఈ సర్వేలు



అట్టడుగున ఉన్న వారిని గుర్తించడానికే తప్ప...వీటి ఆధారంగా ఇప్పటికే ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ది దారుల్లో ఎటువంటి మార్పులు చేయరు. ఈ ఉగాదికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అమల్లోకి రానున్న ఈ కార్యక్రమంలో ఈ ఏడాది ఆగస్టు నాటికి 5 లక్షల అభిలాషి కుటుంబాలను 'సమృద్ధి బంధనమ్' కింద తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సహా సీనియర్ అధికారులు పీయూష్ కుమార్, కాటంనేని భాస్కర్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాబు, పవన్‌తో పోటీ పడుతున్న లోకేష్?

కాకి లెక్కలు చెప్పడంలో తండ్రిని మించిపోవాలని ఆంధ్రప్రదేశ్ షాడో సీఎం, విద్యాశాఖ మంత్రి లోకేష్ తహతహలాడుతున్నట్లు అనిపిస్తోంది. సర్వ మంత్రిత్వ శాఖలపై పెత్తనం చెలాయిస్తున్న ఈయన ఇటీవలే 'ఎక్స్' వేదికగా చేసిన ట్వీట్ ఈ అనుమానాలను బలపరుస్తోంది. ఏమిటా ట్వీట్ అంటే.. 'వైఎస్ జగన్ చేసిన అప్పులపై కట్టాల్సిన వడ్డీనే రూ. 24,944 కోట్లు' అని!. దీంతో, అవకాశం దొరికిందనుకుందేమో.. 'ఈనాడు' మరింత రెచ్చిపోయింది. తప్పుడు కథనాల వండి వార్చేసింది. నిజానిజాలను నిర్ధారించుకుని మరీ వార్తలు రాయాలన్న ప్రాథమిక జర్నలిజమ్ సూత్రాన్ని గాలికి వదిగేసింది. యాభై ఏళ్లపాటు మనుగడలో ఉన్న ఈనాడు ఈ స్థాయికి దిగజారుతుందని ఎవరు ఊహిస్తారు చెప్పండి?.

లోకేష్ ట్వీట్‌కు సంబంధించిన కథనానికి ఈనాడు పెట్టిన శీర్షిక చదివితే జగన్ హయాంలో తెచ్చిన అప్పులకే రూ.24,944 కోట్ల వడ్డీ కట్టాలనేమో కదా! అయితే వాస్తవం ఇది కాదు. 1953 నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించిన వడ్డీ ఇది. అంత మొత్తాన్నీ వైఎస్ జగన్ ఖాతాలోకి వేసి ప్రజలను తప్పుదారి పట్టించాలన్నది ఈనాడు కుత్సిత వ్యూహం!. లోకేష్ తన ట్వీట్‌లో 2019 వరకు ఉన్న అప్పులపై వడ్డీని, జగన్ హయాంలో తెచ్చిన అప్పులపై వడ్డీని పోల్చుతూ కొంత మిస్ లీడ్ చేసే యత్నం చేస్తే.. ఈనాడు మీడియా అబద్ధపు హెడ్డింగ్ పెట్టి మొదటి లైన్‌లో ఇలా రాసింది. 'వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్ చేసిన అప్పులపై కడుతున్న వడ్డీ రూ.24,944 కోట్లకు చేరుకుందని మంత్రి లోకేష్ తెలిపారు' అని! ఆ వెంటనే '2019 నాటికి మొత్తం అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న వడ్డీ రూ.14,155 కోట్లు. దీని కంటే జగన్ పాలనలో చేసిన అప్పులపై కడుతున్న వడ్డీనే అధికం అని లోకేష్ పేర్కొన్నారు' అని రాసింది. మొదటి వాక్యంలో మొత్తం వడ్డీ అంతా జగన్ ఖాతాలో వేసేసింది?. అదంతే.. ఈనాడు బుద్ధే అలా చెడిపోయిందని అనుకోవాలి. ఇక లోకేష్ విషయానికి వద్దాం. ఆయన ఏమంటున్నారంటే 2019 వరకు అందరు ముఖ్యమంత్రులు కలిసి తెచ్చిన అప్పులపై రూ.14,155 కోట్ల వడ్డీ చెల్లిస్తుండగా, జగన్ హయాంలో రూ.24 వేల కోట్లకు చేరిందీ అని చెప్పారు. అదే టైమ్‌లో ఆయన పోల్చవలసింది చంద్రబాబు ఉమ్మడి ఏపీతోపాటు విభజిత ఏపీలోనూ ముఖ్యమంత్రిగా ఉండగా చేసిన అప్పులెంత? అన్నది విభజిత ఏపీలో 2014-19 మధ్య ఎంత అప్పు తీసుకు వచ్చారన్నది కదా!. అదేమీ చెప్పకుండా లోకేష్ అతి తెలివిని ప్రదర్శించారు. ఈ అంశంపై నెటిజన్లు లోకేష్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. లోకేష్ బాబూ.. అసలు నిజం చెబుదామా? అంటూ వాయిస్ ఆంధ్ర పేరుతో ఒక ట్వీట్ వచ్చింది. అందులో ఇలా ప్రస్తావించారు. 2014-19 చంద్రబాబు హయాంలో అప్పుల భారం ?97,000 కోట్ల నుంచి ?3,46,529 కోట్లకు పెరిగింది! అప్పుల భారం మూడింతలు చేసిన చంద్రబాబు, వడ్డీ పెరిగింది అని జగన్‌పై బురదజల్లడం కామెడీ కాదా?. 2019 నాటికి అప్పులపై కట్టిన వడ్డీ ?14,154 కోట్లు. అదే 2024 నాటికి ?24,944 కోట్లు. వడ్డీ పెరగడానికి కారణం 2014-19 మధ్య టీడీపీ చేసిన భారీ అప్పులే కదా?. జగన్ పాలనలో అప్పులు వచ్చాయి కానీ, సంక్షేమానికి, అభివృద్ధికి ఉపయోగపడ్డాయి. కానీ టీడీపీ హయాంలో అప్పు చేసి.. కమీషన్లు, కాంట్రాక్టర్లు,



సింగపూర్ ట్రిప్పులకే ఖర్చు పెట్టారు. అని ఆ ట్వీట్ లో వ్యాఖ్యానించారు. జగన్ హయాంలో 'అమ్మ ఒడి, విద్యా కానుక ఇచ్చారు.. మరి మీ సూపర్ సిక్స్ ఏది మరి? అని ఇంకొకరు ప్రశ్నించారు. వాస్తవాలు చెబితే మైండ్ బ్లాంక్ అవుతుందా బాబూ? అంటూ వైఎస్సార్‌సీపీ ప్రశ్నలు సంధించింది. '%హా=జూ% హయాంలో ప్రజల జీవితం మెరుగుపడింది. కానీ టీడీపీ హయాంలో మాత్రం అప్పులూ, అవినీతీ తప్ప మిగలలేదు! అని ఆ పోస్టులో వ్యాఖ్యానించింది. ఉమ్మడి ఏపీ విడిపోయేనాటికి విభజిత ఏపీ అప్పు పై ఏడాదికి రూ.7488 కోట్లు చెల్లిస్తుండగా, 2019 నాటికి చంద్రబాబు హయాంలో చేసిన అప్పులు కూడా కలిపి కట్టవలసిన వడ్డీ రూ.15,342 కోట్లు. అంటే అంతకుముందు ముఖ్యమంత్రులందరూ చేసిన అప్పుకన్నా మూడు రెట్లు అధికంగా రుణాన్ని తీసుకురావడమే కాకుండా, డబుల్ మొత్తాన్ని వడ్డీగా చెల్లించవలసి వచ్చిన లెక్కలను వైఎస్సార్‌సీపీ నేతలు తమ సమాధానాలలో వివరించారు. 2019లో అప్పును మూడున్నర లక్షల కోట్లకు తీసుకువెళ్లి కూడా చివరకు జగన్ పదవిలోకి వచ్చే నాటికి వంద కోట్లు మిగిల్చి వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పుడు జగన్ జీతాలు కూడా ఇవ్వలేరని టీడీపీ నేతలు భావించి ప్రకటనలు కూడా చేశారు. దానిని కదా ఆర్థిక విధ్వంసం అనాల్సింది? ఆ తర్వాత రెండేళ్ల పాటు కరోనా ఉన్నా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు అమలు చేసిన చరిత్ర జగన్‌ది. అంతేకాదు.. జగన్ దిగిపోయే నాటికి ఏడువేల కోట్లు ఖజానాలో ఉంచి వెళ్లారు. ఈ ఎనిమిది నెలల కాలంలో ఒక్క హామీ అమలు చేయకుండా, అప్పులు మాత్రం రూ.1.30 లక్షల కోట్లు తెచ్చిన ఘనత చంద్రబాబు సర్కార్‌ది అని వైఎస్సార్‌సీపీ నేతలు వాదించారు. ఇది నిజమే.

జగన్ టైమ్‌లో అన్ని పథకాలు అమలై, పోర్టులు, మెడికల్ కాలేజీలు, ఊరూరా భవనాలు నిర్మించినా ఆర్థిక విధ్వంసం అని టీడీపీ కూటమి దుష్ప్రచారం చేస్తుంటుంది. మరి ఈ ఎనిమిది నెలల కాలంలో కాని, అంతకుముందు 2014 టర్మ్‌లో ఐదేళ్లలో కాని నిర్దిష్టంగా ఫలానా అభివృద్ధి చేశామని చెప్పుకోలేని పరిస్థితి టీడీపీది. అప్పుడు రుణమాఫీతో సహా వందల హామీలు అమలు చేయకుండా కాలం గడిపారు. ఇప్పుడు సూపర్ సిక్స్, ఇతర హామీలు అమలు చేయకుండా చంద్రబాబు ప్రభుత్వం గల్లాపెట్టె ఖాళీ అంటూ కథలు చెబుతూ, మరోవైపు ధారాళంగా అప్పులు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే యత్నం చేస్తోంది. 2024 ఎన్నికలకు ముందు చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లు జగన్ ప్రభుత్వం రూ.14 లక్షల కోట్ల అప్పు చేసిందని ప్రచారం చేశారు. తీరా చూస్తే అది రూ.ఏడు లక్షల కోట్లు కూడా లేదు. అందులో చంద్రబాబు ప్రభుత్వ టైమ్‌లో వచ్చిందే సుమారు రూ.మూడు లక్షల కోట్లు ఉంది. అయినా దాని గురించి చెప్పకుండా మొత్తం జగన్ అకౌంట్‌లోవేసి ఎల్లో మీడియాలో ప్రచారం చేస్తుంటారు. అదేకాదు. ఇటీవలి కాలంలో కేంద్రం ఇచ్చిన లెక్కల ప్రకారం జగన్ టైమ్‌లో జీఎస్డీపీ, జీఎస్టీలలో ఏపీలో వృద్ధిలో ఉంటే, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిది నెలల్లో మైనస్‌లోకి వెళ్లింది.

జగన్ టైమ్ లో మైనింగ్ శాఖలో 2023-24లో ఆదాయం రూ.4800 కోట్లు కాగా, అది చంద్రబాబు కూటమి అధికారంలోకి వచ్చాక ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.మూడు వేల కోట్ల వరకే ఉందట. చంద్రబాబు 2014 టర్మ్‌లో మైనింగ్ శాఖ ఆదాయం రూ.8161 కోట్లు ఉంటే, జగన్ ఐదేళ్లలో రూ.17,732 కోట్ల ఆదాయం సాధించింది. అయినా కూటమి నేతలు జగన్ టైమ్ లో ఆర్థిక విధ్వంసం జరిగిందని తప్పుడు ప్రచారం చేస్తారు. దానివల్లే తాము సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక పోతున్నామని ప్రజలను ఏమార్చే యత్నం చేస్తున్నారు. అబద్దాలు చెప్పడంలో చంద్రబాబు మొనగాడు అని దేశవ్యాప్తంగా ఆయా పార్టీల వారు భావిస్తారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అచ్చంగా అదే బాటలో నడుస్తున్నారు. వారిద్దరితో పోటీ పడి లోకేష్ కూడా తనకు తోచిన అబద్దాలను ప్రచారం చేయడం ద్వారా ప్రజలలో ఉండాలని తలపెట్టినట్లు అనిపిస్తుంది. ఒకవైపు కుంభమేళాలో పుణ్యస్నానాలకు కుటుంబ సమేతంగా వెళ్లి వచ్చిన లోకేష్ ఇలాంటి అసత్యాలను చెబితే పాపం అనిపించదా!.

## ఏపీలో అతిపెద్ద కెరీర్ ఫెయిర్

-మొదటిపేజీ తరువాయి

నేషనల్ లీడ్ ఉదయ్ శంకర్, ఏపీ లీడ్ ప్రవీణ్ కుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు. ఏపీలో నిరుద్యోగులకు మంత్రి నారా లోకేశ్ గుడ్‌న్యూస్ చెప్పారు. విశాఖలోని గీతం వర్సిటీ వేదికగా నిర్వహించే అతిపెద్ద కెరీర్ ఫెయిర్ లో భాగస్వాములు కావాలని కోరారు. 49 అగ్రశ్రేణి ఐటీ, ఐటీ ఆధారిత కంపెనీల్లో 10,000ం ఉద్యోగావకాశాలను కల్పించడమే లక్ష్యంగా ఈ కెరీర్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు 'ఎక్స్'లో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన గురువారం సాయంత్రం విడుదల చేశారు.

**జాబ్ మార్కెట్ ట్రెండ్స్:**

**2030 నాటికి ఏ ఉద్యోగాలు పెరుగుతాయ్? ఏవి తగ్గుతాయ్?**

ఏపీ ఉన్నత విద్యామండలి, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థతో కలిసి నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ ఈ మేళా నిర్వహిస్తోంది. మార్చి 5, 6 తేదీల్లో విశాఖలోని గీతం విశ్వవిద్యాలయం వేదికగా కెరీర్ ఫెయిర్ ఉంటుందని లోకేశ్ తెలిపారు. 2004, 2025 పాస్‌అవుట్ (టెక్, ఆర్ట్స్, సైన్స్, ఐటీఐ, పాలిటెక్నిక్ అండ్ డిప్లమా) విద్యార్థులు దీనికి అర్హులు. తొలుత వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం ప్రాతిపదికగా ఈ కెరీర్ ఫెయిర్ సాగుతుంది. అభ్యర్థులు మార్చి 3లోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలి. భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ అవకాశాన్ని యువత మిస్ చేసుకోవద్దని లోకేశ్ సూచించారు.

## ప్రజలు, దేవుడు.. అంతా చూసున్నారు

-మొదటిపేజీ తరువాయి

పాలన ఎక్కువ రోజులు కొనసాగదు" అని వైఎస్ జగన్ అన్నారు. ఇదిలా ఉంటే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏపీఎఫ్‌టీవీడీసీ ఛైర్మన్‌గా పోసాని పని చేశారు. అయితే ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఆపై ప్రెస్ మీట్ నిర్వహించి మరీ ఇకపై రాజకీయాలు మాట్లాడబోనని, వాటికి దూరంగా ఉంటానని ప్రకటించారు. అయితే.. అనూహ్యంగా హైదరాబాద్‌లో ప్రత్యక్షమైన అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీసులు.. ఆయనపై కేసు నమోదైందని చెబుతూ అప్పటికప్పుడే ఆయన భార్యకు నోటీసులు అందజేసి వెంట తీసుకెళ్లారు. తన ఆరోగ్యం బాగోలేదని, భోజనం చేసి తానే వస్తానని చెప్పినా వినలేదు. ఈ క్రమంలో పోసాని కుటుంబ సభ్యులతోనూ రాయచోటి పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. మరోవైపు పోసానిని ఎక్కడికి తీసుకెళుతున్నారనే విషయం కూడా చెప్పకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. గతంలో.. సినిమా పరిశ్రమపై విమర్శలు చేశారని జనసేన నేత మణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోసాని కృష్ణ మురళిపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్లు తెలుస్తోంది. పోసానిపై 196, 353(2), 111 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## అక్రమ నిర్మాణాలకు మార్గదర్శకాలు విడుదల

-మొదటిపేజీ తరువాయి

వచ్చేలా చూడాలి. నిర్మాణం పూర్తయ్యే వరకు ప్లాన్ ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలి. ఎప్పటికప్పుడు అధికారులు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలి. డీవియేషన్ సరిచేసే వరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇవ్వవద్దు. డీవియేషన్ ఉన్న నిర్మాణాలకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇస్తే చర్యలు తీసుకోవాలి. నివాసయోగ్య ధ్రువపత్రం ఇస్తేనే తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి. అక్రమ నిర్మాణాలకు ట్రేడ్, బిజినెస్ లైసెన్స్‌లు జారీ చేయొద్దు. జోనల్ ప్లాన్‌లోనూ డీవియేషన్ లేకుండా నిర్మాణాలు ఉండేలా చూడాలి. నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలి.

## ఓ వైపు రాజీనామాలు..మరో వైపు ఒత్తిళ్లు

**కడప :** నేతల వరుస రాజీనామాలు ఓవైపు టెన్షన్ పెడుతుంటే.. ఉన్న నాయకుల్లో ఆధిపత్య పోరు వైసీపీని మరింత కార్నర్ అయ్యేలా చేస్తోంది. మిగతా చోట్ల ఎలా ఉన్నా? జగన్ సొంత జిల్లాలోనే ఫ్యాన్ రెక్కలు చప్పుడు చేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. లీడర్లను కాపాడుకోవడానికి జగన్..చాలా కష్టపడుతున్నారనే ప్రచారం జరుగుతోంది.జమ్మలమడుగులో కీలక నేతలు ఒకరిపై ఒకరు సాకులు చెప్పుకుంటూ పార్టీని డైలమాలో పడేస్తున్నారట. జమ్మలమడుగు రగడకు చెక్ పెట్టకపోతే ఉన్న పార్టీ కేడర్ జారుకునే పరిస్థితి కనిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మధ్య.. జమ్మలమడుగు జగడం నడుస్తోంది. జగన్ ఎన్నిసార్లు సర్దిచెప్పినా.. పరిస్థితి మళ్లీ మొదటికే వస్తోందనే గుసగుసలు వినిపిస్తున్నాయ్.ఆ మధ్య సుధీర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి మధ్య సయోధ్య కుదిర్చిన జగన్.. జమ్మలమడుగులో చెరో మూడు మండలాలు చూసుకోమని చెప్పి పంపించారు. ఎవరికి కేటాయించిన మండలాల్లో.. అప్పటి నుంచి వాళ్లు కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నారు. ఐతే కొద్దిరోజుల పాటు అంతా బాగానే ఉంది. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.. ఇప్పుడు జమ్మలమడుగు పార్టీ కార్యాలయానికి తరచుగా వస్తున్నారు.ఇదే మరోసారి చర్చకు దారి తీస్తుంది. మరోవైపు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పార్టీ కార్యక్రమాలతో పాటు? రైతు నిరసనలను అజెండాగా పెట్టుకుని తనకు కేటాయించిన మండలాల్లో పార్టీ బలోపేతం దిశగా ముందుకు వెళ్తున్నారు. ఇప్పుడు సుధీర్ రెడ్డి రాకతో వైసీపీ కేడర్ కన్ఫ్యూజన్‌లోకి వెళ్తున్నట్టు టాక్.రామసుబ్బారెడ్డికి కేటాయించిన మండలాల్లో.. ఇప్పుడు సుధీర్ రెడ్డి పర్యటించడం కొత్త చర్చకు దారి తీస్తోంది. లోకల్‌గా ఫ్యాన్ పార్టీకి ట్రబుల్ క్రియేట్ చేస్తోంది. సుధీర్‌రెడ్డి మీద వ్యతిరేకంతో ఉన్న కొందరు నేతలు.. ఎవరి దారి వారు చూసుకునేందుకు కూడా రెడీ అవుతున్నారట. వైసీపీ నుంచి జంప్ అయ్యే ప్రయత్నాలు కూడా మొదలుపెట్టారని ప్రచారం జరుగుతోంది. రామ సుబ్బారెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడానికి వెళ్లారు. ఇలాంటి టైమ్‌లో జమ్మలమడుగులో సుధీర్ రెడ్డి పర్యటించగా.. ఈ విషయాలను పార్టీ కేడర్ జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. తమకు ఒక్క లీడర్‌ను కేటాయించాలని కోరినట్లు టాక్. దానికి కొంత టైమ్ పడుతుందని.. త్వరలోనే అన్నీ సెట్ అవుతాయని చెప్పి వాళ్లను జగన్ తిరిగి పంపించినట్లు తెలుస్తోంది.ఏమైనా జమ్మలమడుగు ఆధిపత్య జగడం.. ఇప్పుడు వైసీపీని ప్రమాదంలో పడేసేలా ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించకపోతే.. పార్టీ కేడర్ చేయి జారిపోయే ప్రమాదం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయ్.

## తగ్గేదెలా... వైసీపీపై పవన్ యాక్షన

**విజయవాడ :** పవన్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో.. పవన్ రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చెప్పడానికి.. అసెంబ్లీ సాక్ష్యంగా మారింది. ఒక్కో మాట.. ఒక్కో తూటాలా వినిపించింది. స్వరం మారేదే లేదు.. స్టాండ్‌లో మార్పు లేదు అన్నట్లుగా ఫ్యాన్ పార్టీని చెడుగుడు ఆడుకున్నారు పవన్. పొత్తుల నుంచి అసెంబ్లీలో వైసీపీ ఎత్తుల వరకు.. కొన్నింటికి క్లారిటీ, ఇంకొన్నింటికి తన మార్క్ వార్నింగ్ ఇచ్చారు. సేనాని ఈజ్ బ్యాక్ అనిపించారు.వైసీపీ, పవన్ యుద్ధం.. ఎప్పటికీ చల్లారనిది! అదే అనిపించింది అసెంబ్లీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం మాటలు వింటే. నిజానికి ఎన్నికల ముందు ఫ్యాన్ పార్టీని పవన్.. అంశాలవారీగా చీల్చి చెండాడారు. డిప్యూటీ సీఎం అయ్యాక.. పాలనపై మీదే ఫోకస్ పెట్టి తన పని తాను చేసుకోపోతున్నారు. ఐతే వైసీపీ నుంచి మాత్రం విమర్శలు ఆగలేదు.కూటమిలో లుకలుకలు స్టార్ట్ అయ్యాయని.. పవన్ దూరం జరుగుతున్నారంటూ సోషల్‌మీడియా వేదికగా వైసీపీ ప్రచారం మొదలుపెట్టింది. ఐతే వాటిపై ఇన్నాళ్లు మౌనంగా ఉన్న పవన్.. అసెంబ్లీ సాక్షిగా విరుచుకుపడ్డారు. పాత పవన్‌ను గుర్తు చేశారు. అదే ఫైర్.. అదే దూకుడు.. తగ్గేదే లే, తగ్గింది లే అన్నట్లుగా పవన్ మాటలు వినిపించాయ్.అసెంబ్లీ సమావేశాల మొదటిరోజు 20 నిమిషాలు మాత్రమే సభకు హాజరైన వైసీపీ ఎమ్మెల్యేలు.. గందరగోళం క్రియేట్ చేశారు. స్పీకర్ పోడియం ఎదుట నిరసన తెలపడంతో పాటు.. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డగించే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత సభ నుంచి వాకౌట్ చేశారు. సభలో జగన్ తీరుపై.. పవన్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు.ప్రతిపక్ష హోదా రాదని ఫిక్స్ అవ్వాలంటూ చురకలు అంటించారు. దీనిపై వైసీపీ రియాక్ట్ అవగా.. శాసనసభ వేదికగా పవన్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల తీరు చూస్తే టెర్రరిజం గుర్తుకు వచ్చిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పేరెత్తి చెప్పకపోయినా.. వైసీపీ ప్రతీ మాటకు కౌంటర్ ఇచ్చారు. పవన్ మాటలు.. ఫ్యాన్ పార్టీకి తగలాల్సినచోట తగినట్లు అనిపించాయ్.వైసీపీ చేసిన రచ్చకు తాను క్షమాపణ చెప్తున్నానంటూ.. ఫ్యాన్ పార్టీని దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు పవన్. ఇది రాజకీయంగా జనసేనకు కలిసివచ్చే అవకాశాలు లేకపోలేదు. కూటమి విషయంలో స్ట్రాంగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. పదేళ్లు కూటమిగానే ఉంటాం.. అధికారం తమదే అన్న పవన్ ఇప్పుడు మరో ఐదేళ్లు పెంచారు.కూటమి ప్రభుత్వం 15ఏళ్లు కొనసాగుతుందని చెప్పారు.

## సంపాదకీయం

# విద్వేష ప్రసంగాలతో విషప్రచారం

కుల, మత తేడాలకతీతంగా స్నేహం, సౌభ్రాతృత్వం విరాజిల్లిన నేల భారతదేశం. అయితే పాలక పార్టీ బిజెపి ద్వేషపూరిత ప్రసంగాలు ఈ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ దేశ వాతావరణాన్ని విషతుల్యంగా మారుస్తున్నాయి. ఇండియా హేట్ ల్యాబ్ (ఐహెచ్ఎల్) తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2024లో ఈ ధోరణి మరింత విస్తరించింది. ఏప్రిల్ నుంచి జూన్ మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికలు, ఆపై మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నాయకుల ద్వేషపూరిత ప్రసంగాలు విస్తరించాయి. ఈ నివేదిక కేవలం సంఖ్యలను మాత్రమే వెల్లడించకుండా, ఈ ప్రసంగాల వెనుక ఉన్న వ్యూహాలను, కీలక పాత్రధారులను, వాటి సైద్ధాంతిక ప్రేరణలను కూడా బహిర్గతం చేసింది. 2024 నివేదిక ప్రకారం, ద్వేష ప్రచారంలో బిజెపి, దాని అనుబంధ సంస్థలు ప్రత్యక్షంగా ముడిపడ్డాయి. గత ఎన్నికల్లో ఫ్రింజ్ సంఘాలు మాత్రమే విద్వేష ప్రసంగాలు చేసేవి. కానీ ఈసారి రాష్ట్ర, కేంద్ర స్థాయి నాయకులు స్వయంగా ఈ విష ప్రచారాన్ని నడిపారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ చేసిన ద్వేషపూరిత ప్రసంగాలను దేశమంతా గమనించింది. దీనివల్ల బిజెపి దేశంలోనే అతి పెద్ద విద్వేష ప్రసంగం ప్రచారకారులుగా మారింది. బిజెపి నాయకులు హాజరైన 340 సమావేశాల్లో 29.2 శాతం విద్వేష ప్రసంగాలు జరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఇది గతేడాదితో పోలిస్తే పెరిగింది. అయినప్పటికీ, బిజెపి కేవలం 50 సంఘటనలకే బాధ్యత వహించింది. సార్వత్రిక ఎన్నికల సమయంలో బిజెపి చేసిన ద్వేష ప్రసంగాలు మొత్తం 76.7 శాతంగా నమోదు అయ్యాయి. కేవలం బిజెపి మాత్రమేకాదు, విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి), బజరంగ్ దళ్ వంటి హిందూత్వ సంస్థలు కూడా విద్వేష ప్రచారాన్ని మరింత పెంచాయి. వీరు పాల్గొన్న 279 కార్యక్రమాల్లో ద్వేషప్రసంగాలు చోటుచేసుకున్నాయి. మహారాష్ట్రలోని సకల్ హిందూ సమాజ్ 56 ద్వేష ప్రసంగాలను నిర్వహించింది. సురేష్ చవాంకే, కాజల్ హిందుస్తానీ, బిజెపి ఎంఎల్ఎ టి. రాజాసింగ్, నితీష్ రాణే వంటి మతతత్వవాదులు ఈ ప్రచారంలో కీలకంగా వ్యవహరించారు. 2024 ఏప్రిల్ 21న రాజస్థాన్ బన్స్వారాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ముస్లింలను చొరబాటుదారులుగా అభివర్ణిస్తూ, వారు హిందువుల సంపదను దోచుకుంటున్నారని ప్రధాని మోడీ చేసిన ప్రసంగం తీవ్ర ప్రభావం చూపించింది. ఎన్నికల సమయంలో మొత్తం 373 ద్వేషపూరిత ప్రసంగాల ఘటనలు నమోదయ్యాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలు దీని వల్ల అత్యధికంగా ప్రభావితమయ్యాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక్కరే 58 ద్వేషపూరిత ప్రసంగాలు చేశారు. 'ఓట్ జిహాద్', 'ల్యాండ్ జిహాద్' వంటి భయపెట్టే పదాలను పదేపదే ప్రస్తావించారు. యోగి ఆదిత్యనాథ్ 86 ద్వేష ప్రసంగాలు చేశారు. అంటే ప్రతి నాలుగు రోజులకు ఒకటి చొప్పున విద్వేష ప్రచారం జరిగింది. ఈ ప్రసంగాల్లో ప్రధానంగా ముస్లింలు, క్రైస్తవులు లక్ష్యంగా మారారు. బిజెపి ఎన్నికల వ్యూహం పూర్తిగా మత భయాన్ని రెచ్చగొట్టడంపైనే ఆధారపడింది. ప్రధాని మోడీ, అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్ లాంటి నాయకులు 'హిందువుల ఆస్తులను బంగ్లాదేశ్ చొరబాటుదారులకు, రోహింగ్యా శరణార్థులకు విరాళంగా ఇస్తారు' అంటూ ప్రతిపక్షాలను దుష్ప్రచారం చేశారు. ఈ ప్రసంగాల ప్రభావంగా మత అల్లర్లు, మూకదాడులు, వ్యవస్థాగత వివక్ష పెరిగాయి. 2024లో ద్వేష ప్రసంగాలు కేవలం బహిరంగ సభలకే పరిమితం కాలేదు. సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా వ్యాప్తి చెందాయి. కొన్ని సెకన్ల వ్యవధిలోనే లక్షలాది మందికి చేరాయి. ఐహెచ్ఎల్ నివేదిక ప్రకారం, 995 ద్వేషపూరిత వీడియోలు ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ట్రాక్ చేయబడ్డాయి. ఒక్క ఫేస్‌బుక్‌లోనే 495 వీడియోలు హోస్ట్ చేయబడ్డాయి. 211 వీడియోలు యూట్యూబ్‌లో కనిపించాయి. బిజెపి నాయకుల 266 మైనారిటీ వ్యతిరేక ద్వేష ప్రసంగాలు బహుళ వేదికలలో ప్రత్యక్ష ప్రసారం అయ్యాయి. మొత్తం 1,165 ద్వేష ప్రసంగాల ఘటనల్లో 1,147 ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నట్లు నివేదిక పేర్కొంది. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి యోగి, ఇతర బిజెపి నాయకులు ద్వేషపూరిత కథనాలను ఎన్నికల ప్రచారంలో ప్రోత్సహించారు. ముస్లింలపై ప్రత్యక్ష హింసకు పిలుపునిచ్చిన 259 ప్రసంగాలు నమోదయ్యాయి. ముస్లిం వ్యాపారాలను బహిష్కరించాలని కోరుతూ 111 ప్రసంగాలు, మసీదులు, ముస్లిం ఇళ్లను ధ్వంసం చేయాలని కోరుతూ 274 ప్రసంగాలు, ముస్లింలపై ఆయుధాలు పట్టుకోవాలని కోరుతూ 123 ప్రసంగాలు జరిగాయని నివేదిక వెల్లడించింది. ఉత్తరాఖండ్‌లో విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమంలో ఒక వక్త 'హిందువులు కాని వారిని చంపడం మోక్షానికి దారి తీస్తుంది' అని బహిరంగంగా ప్రకటించాడు. గతేడాది ద్వేష ప్రసంగాలు ముస్లింలను మాత్రమే లక్ష్యం గా చేయలేదు. క్రైస్తవ వ్యతిరేకత కూడా పెరిగింది. 115 ద్వేష ప్రసంగాలు క్రైస్తవులను లక్ష్యంగా చేసుకున్నవిగా నమోదు అయ్యాయి. 2024 మార్చిలో అసోంలోని హిందూ జాతీయవాద సంస్థలు క్రైస్తవ పాఠశాలలపై దాడులకు పిలుపునిచ్చాయి. ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రీయ బజరంగ్ దళ్ నాయకులు కాథలిక్ పాఠశాలలపై దాడులు చేయాలని కోరారు. ఈ ద్వేష ప్రచారాల ప్రభావంగా మూకదాడులు, బలవంతపు పునఃమార్పిడి ఘటనలు పెరిగాయి. ఇండియా హేట్ ల్యాబ్ 2024 నివేదిక ఓ భయంకరమైన వాస్తవాన్ని వెల్లడిస్తోంది. ద్వేష ప్రసంగాలు ఉద్దేశపూర్వక రాజకీయ ప్రాజెక్టుగా మారాయి. ముస్లింలను, క్రైస్తవులను అణగదొక్కేందుకు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసేందుకు రూపొందించబడ్డాయి. ఈ ద్వేష ప్రచారం ప్రభావాలు రాబోయే సంవత్సరాల్లో మరింత పెరిగే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది.

# భారతీయతకు నిలువెత్తు నిదర్శనం సివిరామన్



వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్దాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులపై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించారు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించారు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో "నైట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ 28-02-1928న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్న దినాన్ని (నేషనల్ సైన్స్ డేజాతీయ విజ్ఞాన దినోత్సవము) గా భారతదేశంలో ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహోన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తుల్లో సర్ సీవి రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నం లోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాసై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు.

పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు. "విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మధించి వేస్తాయి" అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే "విజ్ఞానం అత్యుత్తమైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు. మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ దైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గతమవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్దాంతం. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్యమైనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు. అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్, ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. రామన్ నూటికి నూరుపాళ్ళూ భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి సైన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్సు రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్సులో, పారిశ్రామిక రంగంలోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రోస్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957 లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణపై జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించాడు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూరులో రామన్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్సు అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది. విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించారు.

# మానవసేవే మాధవ సేవ అన్నది జయేంద్ర సరస్వతి నినాదం

## గొప్ప ఆధ్యాత్మిక నేత, సాంఘిక సంస్కర్త

## సాంఘిక సంస్కర్త కంచి మఠానికి 69వ పీఠాధిపతి జయేంద్ర సరస్వతి



మానవసేవే మాధవ సేవ అన్నది జయేంద్ర సరస్వతి నినాదం. 1978లోనే శంకర నేత్రాలయం ప్రారంభమైనా జయేంద్ర సరస్వతి పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత సేవలు విస్తృత మయ్యాయి. శంకర నేత్రాలయ ద్వారా ఉచిత కంటి ఆపరేషన్ తో పాటు కంటి అద్దాలు, భోజనం రవాణా సదుపాయాలను సైతం అందిస్తున్నారు. వైద్యశాలలో రోజుకు 1200 మందికి చికిత్స, 200 మందికి ఆపరేషన్ లు నిర్వహిస్తున్నారు. ఇండియన్ మిషన్ వైద్యశాలలు సైతం జయేంద్ర సరస్వతి ప్రత్యేక చొరవతోనే నిరుపేదలకు వైద్య సేవలను అందిస్తున్నాయి. దక్షిణ భారతంలో ఉన్న ఆరాధనలో పంచభూతాల్లో పృథ్వీక్షేత్రంగా కాంచీపురం అలరారుతోంది. ఈ క్షేత్రంలోని కంచి కామకోటి పీఠానికి విశిష్ట చరిత్ర ది. ది శంకరాచార్య చేతుల మీదుగా ఆవిర్భవించిన ఈ మఠం ద్వారా హిందూ మత సేవలో రెండు దశాబ్దాలకు పైగా జయేంద్ర సరస్వతి నిమగ్నమయ్యారు. భౌగోళికంగా భూమి (కాంచీపురం), ఆకాశం (కడలూరు జిల్లా చిదంబరం), గాలి (చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి), అగ్ని (తిరువణ్ణామలై), నీరు (తిరువన్నైకోయల్) క్షేత్రాలను పిలుస్తుంటారు. వీటన్నింటి సమ్మేళనంతో శ్రీ కంచి కామకోటి పీఠం ఆవిర్భవించినట్టు చరిత్ర చెబుతోంది. ఈ మఠానికి తల భాగంగా శంకరాచార్య వారిని అభివర్ణిస్తుంటారు. క్రీ.శ. 482లో ది శంకర భగవత్పాదచార్య స్వామి ఈ మఠాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ కామకోటి పీఠం సంప్రదాయంగా కామాక్షి అమ్మవారిని సూచిస్తుంటుంది. కామకోటి దుర్గాదేవిని సూచిస్తుంది. శ్రీ శంకర భగవత్పాద (శ్రీ శంకరాచార్య) స్వామివారు కంచిలో స్థిరపడుతూ తనకంటూ ఓ సొంత నివాసంగా ఈ మఠాన్ని నెలకొల్పారు. ఆయన అడుగు జాడల్లో శిష్యులైన శ్రీ సురేశ్వరాచార్య సర్వజ్ఞాత్మాన్, సత్యభోదేంద్ర సరస్వతి, జ్ఞానందేంద్ర సరస్వతి, సుధానందేద్ర సరస్వతి వంటి పీఠాధిపతుల నేతృత్వంలో సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో ఈ పీఠం ముందుకు సాగింది. ఇది వరకు ఉన్న 68 మంది పీఠాధిపతులతో పోల్చితే జయేంద్ర సరస్వతి పీఠం పరిరక్షణకు హిందూ ధర్మ ప్రచారంలో విశిష్ఠ సేవల్ని అందించారు. ఆధ్యాత్మికమే కాదు విద్య, వైద్య, సేవా పరంగానూ మఠాన్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్ళిన ఘనత ఆయనదే. తమిళనాడులోని తిరువారూర్ జిల్లా ఇరుల్‌నీకి గ్రామంలో 1935 జులై 18న జన్మించిన జయేంద్ర సరస్వతి చిన్న తనంలోనే వేదాభ్యాసం, వివిధ శాస్త్రాల పఠనం పూర్తి చేశారు. స్వామీజీ అసలు పేరు సుబ్రహ్మణ్య మహాదేవ అయ్యర్. తన 19వ ఏట అనగా 1954 మార్చి 22న కంచి శంకర మఠానికి చేరుకుని బాలస్వామిజీగా బాధ్యతలు స్వీకరించారు. అప్పట్లో మఠం బాధ్యతల్లో ఉన్న చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామీజీ ఈయనను తన వారసునిగా శిష్యబృందానికి స్వయంగా పరిచయం చేశారు. 1994లో చంద్రశేఖరేంద్ర స్వామి కన్నుమూశాక జయేంద్ర సరస్వతి ప్రధాన పీఠాధిపతి బాధ్యతలను చేపట్టారు. హిందూ ధర్మ ప్రచారం, కంచి మఠ విస్తరణ, శిష్య పరంపర అభివృద్ధి బాధ్యతలను, సేవా, ధార్మిక కార్యక్రమాల అమలు ఆధ్యాత్మిక ప్రచార కార్యక్రమాలను జయేంద్ర సరస్వతి విస్తృతంగా చేపట్టారు. వివిధ సందర్భాలలో రాజకీయ వివాదాలు, కేసులు చుట్టుముట్టినా వాటిని అధిగమించి శిష్యపరంపరను ఏకతాటిపై నడిచేలా చేశారు. ఆధ్యాత్మిక, విద్య, వైద్య సంబంధ విభాగాల్లో శంకర మఠం ట్రస్ట్‌ను ఎంతో అభివృద్ధి చేశారు. మఠం నిధులతో దక్షిణ భారతదేశంలోని ఎన్నో పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ పనులు చేపట్టారు. విద్యా వ్యవస్థను పేదలకు అందుబాటులోకి తీసుకెళ్లి పేద, మధ్య తరగతి వర్గాలకు ఆరాధ్యనీయుడయ్యారు. కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి శివైక్యం 28 ఫబ్రవరి 2017న చెందరు. గొప్ప ఆధ్యాత్మిక నేత, సాంఘిక సంస్కర్తను మన దేశం కోల్పోయింది. (1935-2017)

కొలనుపాక కుమారస్వామి,
సెల్: 9963720669, వరంగల్

# శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో గుంటకల్ కోర్టు జడ్జి మంజుల పుట్టినరోజు పురస్కరించుకొని ప్రత్యేక పూజలు





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ఈరోజు గుంతకల్ కోర్టు జడ్జి మంజుల జన్మదినం పురస్కరించుకుని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి అమ్మవారి పాద సేవకు అభిషేకాలు కుంకుమార్చన చేయడం జరిగినది అనంతరం శివరాత్రి రోజున ఏర్పాటు చేసిన నర్మదా మధు వర్ణం సాలిగ్రామ్ కాశీ శివలింగానికి అభిషేకాలు పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు నందకిషోర్ రాకేష్ చెన్నకేశవ స్వాములు నిర్వహించడం జరిగినది అనంతరం ఆలయ వ్యవస్థాపకులు తలారి పరుశురాముడు శకుంతలమ్మ దంపతులు చేతుల మీదుగా జడ్జి కి స్వామివారి వస్త్రాలు ప్రసాదాలతో శాలువాతో సన్మానించడం జరిగినది అనంతరం మంజుల మేడం మాట్లాడుతూ ఈ రోజు నా పుట్టిన రోజున

శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శన భాగ్యం కలగడం అలాగే మహా శివునికి అభిషేకాలు పూజా కార్యక్రమంలో చాలా బాగా జరిగినవి ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందుతుందని ఎక్కడ చూడని ప్రశాంతత మనసుకు ఆనందాన్నిస్తుందని ఎంతటి ఆలయాన్ని నిర్మించి ఎంతోమంది భక్తులకు దర్శన భాగ్యం కల్పించిన ఈ దంపతులు వీరికి అభినందనలుతెలియజేస్తున్నారన్నారు అనంతరం పరశు రాముడు మాట్లాడుతూ మహా శివుడి పుట్టినరోజున కాశీ సాలిగ్రామ్ శివలింగం దేవస్థానంలో ఏర్పాటు చేయడం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా జరగడం చాలా సంతోషం గా ఉందని అద్భుతంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో జరగడం ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న జడ్జి మంజుల, అన్న ప్రసాద వితరణ భక్తులకు ఏర్పాటు చేయడం జరిగినది మేడం కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శివరాత్రి రోజున పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అన్నదాన కమిటీ సేవకులు పాల్గొనడం జరిగినది

# శ్రీ కనక మహాలక్ష్మి జాతరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు..

**చీపురుపల్లి శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరకు బందోబస్తు ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ.**

**ట్రాఫిక్ రెగ్యులేషను, వాహనాల పార్కింగు, క్యూ లైన్లును పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.**

**సుమారు 700మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్**

**భక్తుల రద్దీ, క్రమబద్ధీకరణకు డ్రోన్స్ వినియోగిస్తామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.**

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** విజయనగరం జిల్లా చీపురుపల్లి పట్టణంలోగల శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర మార్చి 2,3,4 తేదీల్లో జరుగునున్న సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఏర్పాటు చేస్తున్న బందోబస్తు, భద్రత ఏర్పాట్లును విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఫిబ్రవరి 27న క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులతో కలిసి చీపురుపల్లిలోని శ్రీ కనక మహాలక్ష్మి దేవాలయంను సందర్శించి, భద్రత ఏర్పాట్లును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరకు మూడు రోజుల్లో సుమారు 4లక్షల మంది భక్తులు వస్తారన్న అంచనా వేస్తున్నామన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా సుమారు 700మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బందోబస్తును ఆరు సెక్టార్లుగా విభజించామన్నారు. ట్రాఫిక్ రెగ్యులేషను, వాహనాల పార్కింగు, మూవింగు పార్టీలు, దేవాలయం వద్ద, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషను, ముఖ్య జంక్షన్ల వద్ద బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, భక్తులను క్యూ లైన్లలో త్వరితగతిన దర్శనాలు అయ్యే విధంగా చూడాలన్నారు. మఫ్టీలో పోలీసులను నియమించి, గొలుసు, జేబు దొంగతనాలు, ఈవ్ టీజింగు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రహదారిపై వ్యాపారాలు పెట్టకుండా చూడాలని, చీపురుపల్లి మూడు రోడ్లు జంక్షన్ నుండి అమ్మవారి ఆలయ ప్రాంగణం వరకు గల మార్గంలో ఎటువంటి వాహనాలు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. కనక మహాలక్ష్మి జాతర కొరకు వచ్చే భక్తుల యొక్క వాహనాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నేరాలను నియంత్రించేందుకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, వాటిని నిరంతరం పరిశీలిస్తూ, బందోబస్తును పర్యవేక్షించేందుకు తాత్కాలిక కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీని అంచనా వేస్తూ, క్రమబద్ధీకరించేందుకు





డ్రోన్స్ ను వినియోగిస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, క్యూ లైన్లను పంపేందుకు, తోటపల్లి కాలువ ఉన్న ప్రాంతాల్లో బ్యారికేడ్లును పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, రాజాం సిఐ కే.అశోక్ కుమార్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, చీపురుపల్లి ఎస్ఐ ఎల్.దామోదరరావు, గరివిడి ఎస్ఐ లోకేశ్వరరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ మరియు ఇతర కమిటీ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## విద్యార్థులు తల్లిదండ్రుల జేబీలు అక్రమంగా దోస్తున్న ప్రైవేటు స్కూల్లో యాజమాన్యాలు...

**ప్రైవేటు స్కూలు కి కొమ్ముకాస్తున్న మండల విద్యాశాఖ అధికారి నర్సింగరావు..**

**విజయనగరం జిల్లా, శృంగావరపుకోట మండలం, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో భాగంగా మండలంలో ఇప్పటికే కొన్ని ప్రభుత్వాలు పాఠశాలలో మూతపడ్డాయి మరికొన్ని పాఠశాలలు మూసివేత దిశగా ఉన్నాయి. దీని ఆశగా తీసుకొని మండలంలో ఎప్పటికే 17 ప్రైవేట్ పాఠశాల యొక్క అనుమతులు లేని ప్లే గ్రౌండ్, స్కూల్ ఉన్నాయి. ప్రైవేట్ స్కూళ్ల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. ఇక్కడ ప్రైవేట్ స్కూల్ విద్యా వ్యాపారం పై ప్రశ్నించే వారే లేకపోవడమే దీనికి కారణం. మండలంలోని ప్రైవేట్ స్కూల్లో యజమానియాలు స్కూల్ నిర్వహణలో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. అనుమతి లేని బస్సుల్లో సీట్ల పరిమితకు మించి విద్యార్థులను తరలిస్తున్నారు. అనుమతులు లేకుండా స్కూల్లో హాస్టల్స్ నిర్వహిస్తున్నారు. విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ బుక్స్, యూనిఫామ్, షూ, బెల్ట్ వంటివి స్కూల్లోనే అమ్మకాలు సాగిస్తున్నారు. ఇవన్నీ మండల విద్యాశాఖ అధికారికి తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదు. తన కళ్ళముందే ప్రైవేట్ స్కూల్లో యజమాన్యాలు విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై భారాలు వేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ విషయమే ఎంఈఓ నరసింహారావు వద్ద ప్రజాకాంక్ష ప్రశ్నించగా ప్రైవేట్ స్కూల్లో విషయంలో తనేమీ చేయలేనని జిల్లా విద్యాశాఖ అధికారులే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పైగా మీరు నాకు తెలియజేశారు చూస్తానులే అంటూ నిర్లక్ష్యపు సమాధానం చెప్పారు. ఆ వెంటనే మీ ప్రైవేట్ స్కూళ్ల నిర్వహణ బాగోలేదంటూ ఫిర్యాదులు చేస్తున్నారని ప్రైవేట్ స్కూలు యజమానులకు ఫోన్ చేసి మరి ఆయనే చెప్పడం విడ్డూరంగా ఉంది. జిల్లా యంత్రాంగం స్పందించి ఇక్కడ ఎంఈఓ తో పాటు ప్రైవేట్ స్కూల్లో యజమానులపై చర్యలు తీసుకోవాలని





పలువురు పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు...

## ప్రత్తిపాడు లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్య ప్రభ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు.





**పోడూరు,ఫిబ్రవరి27,ప్రజాజ్యోతి న్యూస్** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలంలో తూర్పు పశ్చిమగోదావరి జిల్లా పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ గురువారం ప్రశాంతంగా ముగిసినది. నరసాపురం రెవిన్యూ డివిజన్ అధికారి దాస్ రాజు పోలింగ్ స్టేషన్లను సందర్శించి ఓటర్లకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

3 పోలింగ్ స్టేషన్లలో మొత్తం ఓటర్లు 2363 ఉండగా పురుషులు-1336మహిళలు-1027 కు గాను పురుషులు 963 మహిళలు 731 మొత్తం 1694 71.69% ఓట్లు పోలైనట్లు తాహసీల్దార్ మౌలానా సయ్యద్ ఫాజిల్ తెలిపారు.అయన వెంట ఆర్ ఐ రాంబాబు,రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తప్పిన పెను ప్రమాదం

- రెడ్డిపేట వద్ద చెట్టును ఢీ కొన్న ఆర్టీసీ నాన్ స్టాప్ బస్
- తొమ్మిది మందికి స్వల్ప గాయాలు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రెడ్డి పేట గ్రామం వద్ద పెను ప్రమాదం తప్పింది. రెడ్డిపేట సమీపంలో ఆర్టీసీ బస్సు చెట్టుకు ఢీ కొనడంతో 9 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి .పోలీసులు తెలిపిన వివరాల మేరకు పాలకొండ నుండి విశాఖపట్నం వెళ్తున్న ఆర్టీసీ నాన్ స్టాప్ బస్సు రెడ్డి పేట వద్ద అదుపుతప్పి చెట్టును బలంగా ఢీ కొట్టింది. డ్రైవర్ రెప్పవాల్చడం తో నేరుగా చెట్టుకు ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. అకస్మాత్తుగా జరిగిన పరిమాణంతో సీట్లలో కూర్చున్న ప్రయాణికులు ఎదురు సీట్లకు ఢీ కొట్టారు. బస్సు ముందు అద్దాలు పగిలిపోయాయి.బస్సు ముందు భాగం దెబ్బతిన్నది. ఈ సంఘటనలో తొమ్మిది మందికి స్వల్ప గాయాలయ్యాయి.గాయపడిన వారికి 108 లో ప్రథమ చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడింది. దీంతో సమీపంలో ఉన్న ప్రజలు , ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ కేసు నమోదు చేశారు.

## ఖాజీపేటలో అప్పులభారంతో వ్యక్తి ఆత్మహత్య



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** అప్పులబాధతో బావిలోకి దూకి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పొందూరు మండలం ఖాజీపేట గ్రామంలో విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే ఖాజీపేట గ్రామానికి చెందిన పల్ల లక్ష్మణ రావు (45) పెయింటర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ అవసరాల మేరకు అప్పులు చేశాడు. అప్పుల భారం పెరిగిపోవడం తో బుధవారం రాత్రి గ్రామంలో ఉన్న బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో బావిలో ఉన్న రాయి తలకు గట్టిగా తగిలింది. గ్రామస్తులు లక్ష్మణ రావును బయటకు తీసినప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. మహాశివరాత్రి పర్వదినాన ఇటువంటి ఘటన చోటుచేసుకోవడం తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. మృతుడికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి పిర్యాదు మేరకు స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ కేసు నమోదు చేశారు . పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు.

# ఇంటి పట్టాలు మంజూరు చేయకుండా పేదల జోలికొస్తే సహించం-సిపిఐ




ఆరు రోజులుగా దీక్షలు చేస్తున్న మొద్దు నిద్రలో ఉన్న రెవిన్యూ అధికారులు

బద్వేల్ భూ పోరాటాలకు మద్దతుగా జిల్లా వ్యాప్త ఉద్యమం చేస్తాంసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి . రామయ్య

**బద్వేల్ ఫిబ్రవరి. 27 (ప్రజా జ్యోతి న్యూస్)** గత సంవత్సర కాలంగా గోపవరం మండలం పి పి కుంట వద్ద గుడిసెలు, రేకుల షెడ్లు వేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయడంలో రెవిన్యూ అధికారులు జాప్యం చేయడాన్ని నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పీ. పీ కుంట ఏ.బి బర్ధన్ కాలనీవాసులు గత ఆరు రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలను గురువారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇల్లు లేని నిరుపేదలు మండల వ్యాప్తంగా ఉన్న వారు గత ప్రభుత్వ హయాంలో సర్వేనెంబర్ 15 61 ప్రభుత్వ భూమిలో గుడిసెలు రేకుల షెడ్లు వేసుకొని జీవిస్తున్నారని అలాంటి వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తాసిల్దార్, ఆర్డీవో, దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోవడంతో విదిలేని పరిస్థితుల్లో రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారని ఇంత జరుగుతున్న ఏ ఒక్క రెవిన్యూ అధికారి కనీసం అటువైపు రాకపోవడం శోచనీయం అని పేదల పట్ల రెవెన్యూ అధికారులు అలసత్వం చేస్తున్నారని మండలంలో తాసిల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరం నుంచి కబ్జాల పరంపర కొనసాగుతున్నదని శ్రీనివాసపురం నుండి పి.పి కుంట వరకు భూ బకాసురులు కబ్జాదారులు ఎకరాలు ఎకరాలు ఆక్రమించుకుంటే వాళ్ల పట్ల రెవెన్యూ అధికారులు ఉదాసీనంగా ఉన్నారని కేవలం రెండు సెంట్లు జాగాను పేదవాడు ఆక్రమిస్తే అదేదో అంతర్జాతీయ సమస్య అయినట్లు రూములను పడగొడతాం అని హెచ్చరిక జారీ చేయడం చూస్తుంటే భారత రాజ్యాంగం ప్రకారం జీవించే హక్కు కూడా కాలరాస్తున్నారు. ప్రతి మనిషికి కూడు గూడు గుడ్డ ఇవ్వాల్సిన ప్రభుత్వాలు వాటి నుంచి పక్కకు వైదలడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎర్రజెండా ఆశ్రయించి భూ పోరాటాలు నిర్వహిస్తే అక్కడ కూడా పేద ప్రజలకు అన్యాయం చేయాలని అధికారులు చూస్తున్నారని అయితే పేదల జోలికి వస్తే ఎన్ని అక్రమ కేసులు పెట్టిన జైలుకు పంపించిన ఎన్ని నిర్బంధాలు పెట్టినప్పటికీ పేదలకు ఇంటి పట్టాలు మౌలిక సౌకర్యాలు దక్కేంతవరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. దీక్షలో ఉన్న వారు మొక్కవోని ధైర్యంతో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఉండాలని ఆయన కోరారు. మీరు చేస్తున్న పోరాటానికి జిల్లా పార్టీ తో పాటు ప్రొద్దుటూరు పార్టీ కూడా మీకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్. భూ పోరాట కమిటీ కన్వీనర్ పీ.వీ రమణ. కార్యదర్శి వెంకటయ్య. సహాయ కార్యదర్శి ఓబులేసు. కమిటీ సభ్యులు ఓబులమ్మ. లక్ష్మమ్మ కే .పెంచలయ్య. విజయ్. సుబ్బారాయుడు మరియు 21 మంది కాలనీవాసులు దీక్షలో పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరించండి

**మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి**



**బద్వేల్ ఫిబ్రవరి. 27 (ప్రజా జ్యోతి న్యూస్)** ఈ రోజు పురపాలక కార్యాలయం వద్ద పన్నులు వసూలు చేయు సిబ్బంది మరియు నీటి సరఫరా చేయు సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహి చారు. ఆయన మాట్లాడుతూ బద్వేల్ మున్సిపల్ పరిధిలో అక్రమ కుళాయిలు ఉన్నాయని అక్రమ కులాయిలు అన్నీ కూడా తక్షణమే రెగ్యులర్ చేయించాలని చేయించుకొని పక్షంలో కుళాయిలు తొలగించాలని సిబ్బందికి తెలిపారు. కొంత మంది పురపాలక సంఘం ద్వారా అందించే త్రాగునీరు మునిసిపాలిటీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణ పనులకు , స్లాబ్, క్యూరింగ్ మరియు ఇతర నిర్మాణ పనులకు వాడుతున్నట్లుతెలిసింది. బ్రహ్మ సాగర్ నుండి మునిసిపాలిటీకి అందించే త్రాగునీటి లో తగు మోతాదులో క్లోరిన్ వుండడం వలన సదరు నీటిని స్లాబ్, క్యూరింగ్ ఇతర ఎలాంటి నిర్మాణ పనులకు వాడిన ఇనుము,సిమెంట్ తదితర వాటితో రియాక్షన్ జరిగి ఇంటి నిర్మాణాలు త్వరగా పాడవుతాయని %జుఇ%: స్లాబ్ పెలుసులు ఊడిపడటం, గోడలు ఉర్లీ పడటం జరుగుతుంది అన్నారు. నీరు సరఫరా చేయు సిబ్బంది నిత్యం తిరుగుతూ ప్రజలకు పై విషయాల పై అవగాహన కల్పించి ఎవరైతే అట్లు కనెక్షన్ తీసుకున్నరో ఆ కుళాయి కనెక్షన్లుతక్షణమేతొలగించాలన్నారు. వచ్చేది వేసవికాలంకాబట్టి నీరువృధాచేయకుండా అవసరం మేరకే వాడుకోవాలన్నారు. అన్ని సచివాలయాలలో పన్నుల వసూళ్ల కొరకు కౌంటర్లు ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. మార్చి చివరి వరకు సెలవు రోజులలో కూడా పురపాలక కార్యాలయం వద్ద కౌంటర్ ఓపెన్ చేసి వుంటుంది అని తెలిపారు.అంతే కాకుండా ఆన్లైన్ మరియు ఫోన్ పే ద్వారా కూడా చెల్లింపులు చేయవచ్చన్నారు.కావునపన్నుబకాయిదారులందరు కూడా అన్నీ రకాల పన్నులు సకాలంలో చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో మునిసి పల్ అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్. తదితరులుపాల్గొన్నారు.

# గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం.

చెత్త నుండి సంపద సృష్టించడానికి ప్రజలు సహకరించాలి.



**ఇరగవరం ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి న్యూస్ :** అర్జునుడు పాలెం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గ్రామ సర్పంచ్ పోతుల గంగాధరరావు అన్నారు.గురువారం సర్పంచ్ ప్రజా జ్యోతి విలేఖరితో పలు విషయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో ప్రయాణిస్తుందని అలాగే పవన్ కళ్యాణ్ శాఖ ప్రత్యేకించి పంచాయతీరాజ్ శాఖను తీసుకుని, గ్రామాలను అభివృద్ధి పదంలో నడపటం తో పాటు, గత ప్రభుత్వ హయాంలో ఎందుకు పనికి రాకుండా పోయిన సర్పంచులకు మంచి గౌరవాన్ని కలిగించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం శుభ పరిణామమని సర్పంచ్ పోతుల గంగాధరరావు తెలిపారు. అంతేకాకుండా పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి గ్రామ స్వరాజ్యం, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అంటే రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించి ఆర్థిక సహకారాన్ని అందించడం, శుభ పరిణామం అని తెలిపారు. అర్జునుల పాలెం గ్రామంలో ప్రత్యేకించి తాగునీటి అవసరాలు తీర్చడానికి పక్క ప్రణాళిక రూపొందించామని, అలాగే రానున్న రోజుల్లో అవసరమైన చోట రోడ్లు, డ్రైన్లు, నిర్మిస్తామని, గ్రామంలో ప్లాస్టిక్ ని పూర్తిగా నిర్మూలించి ప్లాస్టిక్ రైతు గ్రామంగా తీర్చిదిద్దడానికి పూనుకున్నామని, దీనికి గ్రామస్తులు సహకరించాలని అన్నారు, అలాగే గ్రామ ప్రజలు తడి చెత్తను కుడి చెత్తను వేరువేరుగా గ్రీన్ వెహికల్స్ లలో పారిశుద్ధ్య కార్మికులు వచ్చినప్పుడు వేసి చెత్త నుండి సంపదను సృష్టించడానికి కూడా ప్రజలు సహకరించాలని అన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు...

సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బంది అభినందించిన ఎస్పి...

తుషార్ డూడి ఐపిఎస్..



**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 27:-( ప్రజా జ్యోతి )స్టాఫ్ రిపోర్టర్** పటిష్ట బందోబస్తు నడుమ ఎమ్మెల్సీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ తెలిపారు. ఉమ్మడి కృష్ణ, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం బాపట్ల జిల్లాలోని బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజక వర్గాలలోని 34 పోలింగ్ కేంద్రాలలో జరిగాయి. బాపట్ల పట్టణం, కర్లపాలెం, రేపల్లె పట్టణం, వేమూరు, అడవుల దీవి, చుండూరు లలోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ స్వయంగా సందర్శించారు. క్యూలైన్ ల నిర్వహణ, ఎన్నికలు జరుగుతున్నా తీరు, భద్రత చర్యలను పర్యవేక్షించారు. ఎన్నికలు నియమ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఓటర్లు ఇబ్బందిపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్, నిషేధిత వస్తువులు అనుమతించవద్దని విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ఆదేశించి పలు భద్రతాపరమైన సూచనలు చేసినారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలకు జిల్లాలోని బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాలలోని 34 పోలింగ్ కేంద్రాలలో జరిగాయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 9 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అవి కర్లపాలెం, రేపల్లె, చుండూరు లలో ఉన్నాయని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించి అధిక సంఖ్యలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైనా అనుకోని సమస్య తలెత్తితే వెంటనే చేరుకునే విధంగా 6 రూట్ మొబైల్ పార్టీలను, 6 స్ట్రైకింగ్ ఫోర్స్, 2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను ఉంచామన్నారు. జిల్లాలో మొత్తం 270 మంది పోలీసులు ఎన్నికల విధులు నిర్వహించారన్నారు. వీరిలో ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు డిఎస్పీలు, ఏడుగురు సీఐలు, 13 మంది ఎస్సైలు ఉన్నారని తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది సమర్థవంతంగా తమ విధులు నిర్వహించారన్నారు. అందరూ సిబ్బంది సమిష్టి కృషి కారణంగా కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎన్నికలు విజయవంతంగా జరిగాయని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా సమయస్ఫూర్తి తో పనిచేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే కూన రవికుమార్,ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పొందూరు మం డలంలో గురువారం నిర్వహించిన ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల 2 లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీసులు ఎటువంటి ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో 199 ఓట్లు ఉండగా 192 ఓట్లు పోలయ్యాయి. మండల కేంద్రంలో పార్క్ సమీపంలో ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో వేసిన టెంట్ ను పియూసి చైర్మెన్ , ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ,విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు పరిశీలించారు. ఎస్. ఐ వి సత్యన్నారాయణ ఎటువంటి గొడవలు , తగాదాలు లేకుండా ఏర్పాట్లు చేశారు.

## లంకమల అటవీప్రాంతంలో 12 శాసనాల నకళ్ళుతయారీ



**బద్వేల్ ఫిబ్రవరి. 27 (ప్రజా జ్యోతి న్యూస్)** మండల పరిధిలోని లంకమల అటవీ ప్రాంతంలో భారత పురావస్తు సర్వేక్షణ బృందం గురువారం 12 శాసనాల నకళ్ళు తయారు చేసింది. భారతీయ పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్ కానిపాడు మునిరత్నం రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మా బృందం రిజర్వుడు అటవీ ప్రాంతంలో పర్యటించటం ఇది మొదటిసారి అని తెలిపారు.క్రీస్తు శకం నాలుగో శతాబ్ద%శీ% నుంచి 8వ శతాబ్దం వరకు ఉన్న ఈ శాసనాలను ఇటీవల శ్రీలంకమల అభయారణ్యం అటవీ శాఖ అధికారి బి.కళావతి కనుగొన్నారన్నారు. ఆమె ఈ విషయాలనుభారత పురావస్తుదృష్టికితీసుకెళ్లగా మా బృందం పర్యటించిందన్నారు . ఈ పర్యటనలో భాగంగా కళావతి కనుక్కున్న శాసనాలను మా బృందం పరిశీలించి వాటి నకలను తయారు చేసి భద్రపపరిచేందుకు సిద్ధం చేసుకున్నామని చెప్పారు.ఈ శాసనాలు దక్షిణ భారత దేశ చరిత్ర, సంస్కృత,పాలన, భాష ను అర్థం చేసుకోవడానికి ఎంతో సహకరిస్తాయని వివరించారు.యంగ్ ఫారెస్ట్ అధికారి కళావతి కృషి గణ నీయమైనదని ఆయన కొనియాడారు. ఇలాంటి పర్యటనలు భవిష్యత్తు పురావస్తు పరిశోధనలకు ప్రేరణ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బృందం పర్యటనకు అనుమతినిచ్చిన ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి మునిరత్నం రెడ్డి అభినందనలు తెలిపారు.

## గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి**



**బద్వేలు ఫిబ్రవరి 27 :( ప్రజా జ్యోతి న్యూస్)** గంజాయి విక్రయ దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని బద్వేల్ ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి అన్నారు.గంజాయి సరఫరా పై నిఘాపెట్టి ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ నీలకంతేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పీపీ కుంట వద్ద ఆయన ప్రత్యేక తనిఖీ చేపట్టారు. అనంతరం గురువారం ఆయన మాట్లాడుతూ పి పి కుంట కూడలిలో ప్రత్యేక తనిఖీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇందులో 850 గ్రాముల ఎండు గంజాయితో పాటు ముగ్గురు వ్యక్తులను ఒక ద్విచక్ర వాహనాన్ని ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా నాయుడుపేటకు చెందిన మరో వ్యక్తిని అరెస్ట్ చేసి 950 గ్రాముల గంజాయిని స్వాదినపరుచుకున్నామన్నారు.ఈ కేసులో మరో ఇరువురిని అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి .విష్ణువర్ధన్ రెడ్డి . స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి .కానిస్టేబుల్లు నారాయణరెడ్డి.ఎస్ బాలేష్.కొండలరావు. హుస్సేన్ వల్లి.తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్..



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ తెలిపారు. ఉదయం నుంచి ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ ప్రక్రియను, భద్రతాపరమైన అంశాలను ఎస్పీ పరిశీలిస్తూ,పోలింగ్ జరుగుతున్న సరళని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద నియమించబడిన అధికారులు, సిబ్బందిని సమయతపరుస్తూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఎస్పి ఎన్నికలు ఆధ్యాంతం పరిశీలించారు. అడిషనల్ ఎస్పీ ర్యాంక్ అధికారుల పర్యవేక్షణలో పోలింగ్ టీమ్లు, మొబైల్ టీమ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ పర్యవేక్షించారు. మొత్తంగా జిల్లాలో ఎన్నికల ప్రశాంతంగా జరిగాయి.

# అధికారుల పని తీరు మారాలి.

కలెక్టర్ వెంకట మురళి..
రహదారి పనులు సక్రమంగా జరగకపోవడం పట్ల కలెక్టర్ అసహనం
కొన్ని పనులు ప్రారంభించకపోవడం పట్ల ఆగ్రహం..
పలు రోడ్ల పనులు పరిశీలించిన కలెక్టర్..

**బాపట్ల, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** గుంతల రహిత రహదారుల నిర్మాణంలో అధికారుల పనితీరు మారాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. రేపల్లె-నిజాంపట్నం, చెరుకుపల్లి-నిజాంపట్నం, పిట్టలవానిపాలెం, నగరం మండలాలలో రహదారుల మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. మరమ్మతు పనులు సక్రమంగా జరగకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఆయా రహదారులను కలెక్టర్ పరిశీలించారు. గుంతలు రహిత కార్యక్రమం కింద పనులు మంజూరై మూడు నెలలు గడిచిందన్నారు. నేటికి కొన్ని ప్రాంతాలలో పనులు ప్రారంభించక పోవడం పట్ల ఆర్ అండ్ బి అధికారులను ఆయన ప్రశ్నించారు. రహదారులపై గోతులు పడి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికారులకు పట్టడం లేదా అని నిలదీశారు. ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి గుంతల రహిత కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టిందన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం పనులలో పురోగతి కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పివిపాలెం మండలంలోని 13 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి అధికారులు చేపట్టిన మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. రహదారిపై




నడుచుకుని వెళ్తూ స్థానికులతోనూ కలెక్టర్ మాట్లాడారు. మరమ్మతు పనులు ఎప్పుడు జరిగాయి, ఎలా జరుగుతున్నాయి, ప్రజలకు ఉపయోగంగా ఉందా, అంటూ అరా తీశారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు సూచించినప్పటికీ పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోకపోవడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ప్రజా ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో శాసనమండలి ఎన్నికలు..

**కలెక్టర్ వెంకట మురళి..**

**బాపట్ల, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు బాపట్ల జిల్లాలోని 12 మండలాలలో గురువారం జరిగాయి. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రేపల్లె, బాపట్ల మండలాలలో విస్తృతంగా పర్యటించారు. రేపల్లె పట్టణం ప్రకాశం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఒకే ప్రాంతంలో 404, 405, 406, 407, 407ఎ ఐదు పోలింగ్ కేంద్రాలు, అక్కడే 3,340 మంది ఓటర్లు ఒకే పాఠశాల పరిధిలో ఉండడంతో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలోనికి వెళ్లి పోలింగ్ సరళిని ఆయన నిశితంగా పరిశీలించారు. పోలింగ్ విధానం, పోలింగ్ శాతంపై పిఓలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ నేరుగా ఓటర్లతోనూ ఆయన మాట్లాడారు. క్యూలో నిల్చొని ఒక్కొక్కరు ఓటు వేయడానికి కొంత సమయం పడుతుందని ఓటర్లు ఆయన దృష్టికి తెచ్చారు. పోలింగ్ ప్రక్రియ వేగంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. సెక్టార్, రూట్ ఆఫీసర్లకు ఆయన పలు సూచనలు చేశారు. రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

**శాంతిభద్రతలకు ఎక్కడ విఘాతం లేదు..**
**కలెక్టర్ వెంకట మురళి వెల్లడి..**

శాసనమండలి ఎన్నికలలో శాంతిభద్రతలకు ఎక్కడ ఎలాంటి విఘాతం కలగలేదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. బాపట్ల పట్టణం మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని 413, 414, 413-ఏ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. 413 పోలింగ్ కేంద్రం పరిధిలో 546 మంది ఓటర్లు ఉండగా, మధ్యాహ్నం 1.45 గంటలకు 300 ఓట్లు పోలయ్యాయని సంబంధిత పిఓ కలెక్టర్ కు






వివరించారు. బాపట్ల పట్టణంలో పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఓటర్లంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. బాపట్ల జిల్లాలోని బాపట్ల, వేమూరు, రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 12 మండలాలలో ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. పట్టభద్రుల ఓట్లు అధికంగా ఉన్న రేపల్లె, బాపట్ల మండలాలలో పరిశీలించామన్నారు. ఓటర్లకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2 న మాదిగ అమరవీరుల సంస్మరణ సభ..

ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ..
ప్రతి గ్రామంలో సంస్మరణ సభలు జరపాలి..
సభలు విజయవంతం చేయాలని విస్సంపల్లి పిలుపు..

**జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మార్చి ఒకటో తేదీన మాదిగ అమరవీరుల సంస్కరణ సభలను విజయవంతంగా నిర్వహించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) రాష్ట్ర నాయకులు, పోలవరం నియోజకవర్గ పరిశీలకులు విస్సంపల్లి సిద్దు మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చ్ 1 మాదిగ అమరవీరుల సమస్మరణ సభలు ప్రతి గ్రామంలో జరపాలని ఆయన పేర్కొన్నారు. ఈనెల 22న జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మందకృష్ణ మాదిగ ఈ మేరకు ఆదేశాలు ఇచ్చారని సిద్దు మాదిగ తెలిపారు. పోలవరం నియోజకవర్గంలో ఉన్న 7 మండలాల ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎమ్మెస్ ఎఫ్, ఎంఎంఎస్, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ఎవరి సొంత గ్రామంలో వారు మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పించి వారి ఆశయ సాధన కోసం సభలో సమావేశాలు పెట్టే జాతిని చైతన్యం చేయాలని సిద్దు మాదిగ పిలుపునిచ్చారు. తప్పనిసరిగా కృష్ణ మాదిగ ఆదేశాలను తూచా తప్పక పాటించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఎవరి సొంత గ్రామంలో వారు మాదిగ అమరవీరుల కార్యక్రమం జరిపిన తర్వాత మండల స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో జరపాలని , జిల్లాస్థాయిలో పాల్గొని సక్సెస్ చేయాలని మందకృష్ణ మాదిగ



తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు విస్సంపల్లి సిద్దు మాదిగ వెల్లడించారు.

# చెత్త నుండి సంపద సృష్టిస్తాం

**పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్.**

పెనుమంట్ర ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి న్యూస్ : చెత్త నుండి సంపద సృష్టిస్తామని దానికి తగ్గట్టుగా మల్లిపూడి గ్రామ ప్రజలు పంచాయతీ వారికి సహకరించాలని గ్రామ కార్యదర్శి దుర్గా ప్రసాద్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి దుర్గా ప్రసాద్, గురువారం ప్రజాజ్యోతి విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ మల్లిపూడి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, దానిలో భాగంగా తడి చెత్తను పొడి చెత్తను ఇంటి వద్దకు గ్రీన్ వెహికల్స్ వచ్చినప్పుడు వేరువేరుగా వేసేలా గ్రామ ప్రజలకు చెప్పడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో ప్లాస్టిక్ కవర్లను ఎవరు వినియోగించవద్దని ఇప్పటికే ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు రోగాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ చేస్తున్నామని తెలియజేశారు.గ్రామ సర్పంచ్ దొంగ మహాలక్ష్మీ కూడా గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో రాజీ లేకుండా కష్టపడి పని చేస్తారని కాబట్టి గ్రామ ప్రజలు కూడా పంచాయతీ వారికి పూర్తి స్థాయిలో సహకరించి చెత్త నుండి సంపద సృష్టించడానికి, ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చడానికి సహాయ పడాలని పంచాయితీ కార్యదర్శి దుర్గాప్రసాద్ తెలియజేశారు.కాగా గ్రామస్తులు కూడా మునుపటి కంటే పంచాయతీ కార్యదర్శిగా దుర్గాప్రసాద్, భాధ్యతలు తీసుకున్నప్పటినుంచి గ్రామంలో త్రాగునీరు సమస్య లేకుండా చేయడంతో పాటు, డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడం, వీధిలైట్లు వెలిగేలా చేయటం, పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించడం వంటివి చేయడంతో గ్రామంలో ఎటువంటి సమస్యలు లేవని గ్రామ ప్రజలు పలువురు తెలియజేశారు.



## చెత్త నుండి సంపద సృష్టిస్తాం

**పంచాయతీ కార్యదర్శి అడబాల సుధీర్ కుమార్.**




**ఇరగవరం ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి న్యూస్ :** చెత్త నుండి సంపద సృష్టిస్తామని దానికి తగ్గట్టుగా కత్తవపాడు గ్రామ ప్రజలు పంచాయతీ వారికి సహకరించాలని గ్రామ కార్యదర్శి అడబాల సుధీర్ కుమార్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అడబాల సుధీర్ కుమార్ గురువారం ప్రజాజ్యోతి విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ కత్తవపాడు గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, దానిలో భాగంగా తడి చెత్తను పొడి చెత్తను ఇంటి వద్దకు గ్రీన్ వెహికల్స్ వచ్చినప్పుడు వేరువేరుగా వేసేలా గ్రామ ప్రజలకు చెప్పడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో ప్లాస్టిక్ కవర్లను ఎవరు వినియోగించవద్దని ఎప్పటికీ ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు రోగాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ చేస్తున్నామని తెలియజేశారు.గ్రామ సర్పంచ్ మామిడి ఫణింద్ర వరప్రసాద్ లక్ష్మీ కూడా గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో రాజీ లేకుండా కష్టపడి పని చేస్తారని కాబట్టి గ్రామ ప్రజలు కూడా పంచాయతీ వారికి పూర్తి స్థాయిలో సహకరించి చెత్త నుండి సంపద సృష్టించడానికి, ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చడానికి సహాయ పడాలని పంచాయతీ కార్యదర్శి అడబాల సుధీర్ కుమార్ తెలియజేశారు.కాగా గ్రామస్తులు కూడా మునుపటి కంటే పంచాయతీ కార్యదర్శిగా అడబాల సుధీర్ కుమార్ బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి గ్రామంలో త్రాగునీరు సమస్య లేకుండా చేయడంతో పాటు, డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడం, వీధిలైట్లు వెలిగేలా చేయటం, పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించడం వంటివి చేయడంతో గ్రామంలో ఎటువంటి సమస్యలు లేవని గ్రామ ప్రజలు పలువురు తెలియజేశారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న రెవరెండ్ తానేటి ఏసురత్నం.



**పెనుమంట్ర ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి న్యూస్ :** పెనుమంట్ర మండలం,మార్టేరు శివరావుపేట అసిస్ట్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు,సువార్త సేవకుడు,రెవరెండ్,తానేటి.ఏసురత్నం గారికి సామాజిక సేవా,సువార్త పరిచర్యలో భాగంగా ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ షాలేం ఎపిస్కోపల్ డయో సిస్ రాజమండ్రి నగరంలో జరిగిన కాంగ్రిగేషన్లో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం సందర్భంగా ఈ డాక్టరేటును ప్రధానం చేశారు , ఈ సందర్భంగా పలువురు తానేటి ఏసు రత్నం గారికి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ఆచంట నియోజకవర్గం,పాలకొల్లు,తణుకు పరిసర ప్రాంత దైవజనులు,పాస్టర్స్,స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు,రాష్ట్ర జలవనురులశాఖ మంత్రి నిమ్మల.రామనాయుడు,ఎమ్మెల్యే లు పితాని.సత్యనారాయణ, అరిమిల్లి. రాధాకృష్ణ,జడ్పీటీసీ సభ్యులు కర్రి.గౌరి సుభాషిణి,గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు),వేణుబాబు,పాస్టర్స్ సామ్యూల్ జాన్సన్,సామ్యూల్ రాజు,సాల్మన్ దొర,చిరంజీవి,రాజ్ కుమార్,ప్రేమ్ కుమార్, యల్లమెల్లి కిషన్ కుమార్,పీస్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ సెక్రటరి విక్టోరియా భరత్, సర్పంచ్ చెట్టుబత్తుల సువర్ణ రాజు, పోతిమూడి రామచంద్రారావు,రత్నం రాస్,కొవ్వూరి. సీత,మట్టా.కుమారి తదితరులు, ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనది..

ఎమ్మెల్యే సత్తి ప్రభ..



**కాకినాడ జిల్లా( ప్రజా జ్యోతి )స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాలను సందర్శించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని, ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. నియోజకవర్గంలోని 4 మండలాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాలను నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజు జనసేన ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి సింగిలిదేవి సత్తిరాజు మరియు ఎన్డీఏ కూటమి శ్రేణులతో కలిసి సందర్శించి, నాయకులకు దిశానిర్దేశం చేశారు. పోలింగ్ సరళిపై ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకుని, ఓటింగ్ శాతంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధిక శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచనలు ఇచ్చారు. ఉదయం నుంచి టిడిపి శ్రేణులను అప్రమత్తం చేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు సునాయాసంగా దక్కేలా సూచనలు, సలహాలు ఇచ్చారు. పట్టబద్రులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మా ఎమ్మెల్యే పితాని సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

## సర్పంచ్ నక్క శ్యామల సోని వేదవ్యాస శాస్త్రి.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని కలిసినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉంది.

**పెనుగొండ ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి న్యూస్ :** మాకు గురుసమానులు, నీతి నిజాయితీకి నిలువెత్తు రూపం గా నిలిచే ఆచంట నియోజకవర్గ మా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహకారంతో పెనుగొండ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ వేద వ్యాస శాస్త్రి అన్నారు.గురువారం పంచాయతీ కార్యాలయంలో ప్రజా జ్యోతి విలేకరితో మాట్లాడిన సర్పంచ్ నక్క శ్యామల సోనీ వేదవేశ శాస్త్రి, పలు విషయాలను పంచుకున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహకారంతో గత ప్రభుత్వ హయాంలో పెనుగొండ గ్రామంలో కనీసం నడవడానికి వీలు లేకుండా పోయిన రోడ్లను ఇప్పటికే పలుచోట్ల పూర్తి చేశామని, అలాగే అవసరమైన చోట్ల డ్రైన్లు కూడా నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు.గత కొన్ని రోజులుగా ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ప్రజలకు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించమని తద్వారా గ్రీన్ వెహికల్స్ తో చెత్తను సేకరించి చెత్త నుండి సంపద సృష్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు, మరీ ముఖ్యంగా పెనుగొండ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి పక్కా ప్రణాళిక రూపొందించి అమలు చేయబోతున్నామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్ కి కనీస విలువ లేకుండా పోయిందని, అంత మాత్రమే కాకుండా పంచాయతీకి నిధులు కేటాయించకుండా పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. అలాంటిది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, పంచాయతీలకు నిధులు సమకూరడంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి ప్రతి సర్పంచ్ లకి వీలు కుదిరిందని, అంతేకాకుండా సర్పంచులకు గౌరవం కూడా దక్కిందని అన్నారు. అలాగే ఈ మధ్యనే వాసవి మాతను దర్శించుకోవడానికి పెనుగొండ గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును,స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ సహకారంతో కలిసి నందుకు తనకు ఎంతో ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆలపాటి...

ప్రజాస్వామ్యానికి ఓటు ఆయుధం లాంటిది ఎమ్మెల్సీ అభ్యర్థి...
ఆలపాటి రాజేంద్రప్రసాద్..

**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 27:-( ప్రజా జ్యోతి )స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల నియోజకవర్గంలో గుంటూరు కృష్ణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ సరళిని కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పరిశీలించారు అనంతరం అధికారులను ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని,పోలింగ్ కేంద్రాల్లో ఉన్న సౌకర్యాలపై ఓటర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్య పాలనకు చాలా విలువైనది తెలిపారు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ సజావుగా సాగుతుందని ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగలేదని చెప్పారు పట్టభద్రులకు చంద్రబాబు నాయుడు పాలనలోనే న్యాయం జరుగుతుందని సూచించారు రాష్ట్రంలో నిరుద్యోగాన్ని తగ్గించే దిశగా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని రానున్న ఐదేళ్లలో మంచి విద్యతో కూడిన ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించేలా కృషి చేస్తున్నారని తెలియజేశారు పట్టభద్రులు మీ ఓటును వినియోగించుకుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు ఈ సందర్భంగా వేగేశన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకుని చంద్రబాబు నాయుడు బలపరిచిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు ప్రజాస్వామ్యానికి ఓటు అనేది ఒక ఆయుధం లాంటిదని సూచించారు రానున్న ఐదేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ఆలపాటి నిరుద్యోగ యువతకు ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలను చేరువయ్యాల కృషి చేసే వ్యక్తి అని పేర్కొన్నారు సుదీర్ఘ అనుభవం గల వ్యక్తి ఆలపాటి అని ఎమ్మెల్యే తెలిపారు అనంతరం వెంట వచ్చిన కూటమి శ్రేణులకు పార్టీ నాయకులకు ఆలపాటి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు





**ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనది..**
**ఎమ్మెల్యే సత్తి ప్రభ..**

ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాలను సందర్శించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని, ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. నియోజకవర్గంలోని 4 మండలాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాలను నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజు జనసేన ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి సింగిలిదేవి సత్తిరాజు మరియు ఎన్డీఏ కూటమి శ్రేణులతో కలిసి సందర్శించి, నాయకులకు దిశానిర్దేశం చేశారు. పోలింగ్ సరళిపై ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకుని, ఓటింగ్ శాతంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధిక శాతం ఓటింగ్ జరిగేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచనలు ఇచ్చారు. ఉదయం నుంచి టిడిపి శ్రేణులను అప్రమత్తం చేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు సునాయాసంగా దక్కేలా సూచనలు, సలహాలు ఇచ్చారు. పట్టబద్రులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తగ్గేదెలా...
# వైసీపీపై పవన్ యాక్షన్

**విజయవాడ :** పవన్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో.. పవన్ రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చెప్పడానికి.. అసెంబ్లీ సాక్ష్యంగా మారింది. ఒక్కో మాట.. ఒక్కో తూటాలా వినిపించింది. స్వరం మారేదే లేదు.. స్టాండ్‌లో మార్పు లేదు అన్నట్లుగా ఫ్యాన్ పార్టీని చెడుగుడు ఆడుకున్నారు పవన్. పొత్తుల నుంచి అసెంబ్లీలో వైసీపీ ఎత్తుల వరకు.. కొన్నింటికి క్లారిటీ, ఇంకొన్నింటికి తన మార్క్ వార్నింగ్ ఇచ్చారు. సేనాని ఈజ్ బ్యాక్ అనిపించారు.వైసీపీ, పవన్ యుద్ధం.. ఎప్పటికీ చల్లారనిది! అదే అనిపించింది అసెంబ్లీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం మాటలు వింటే. నిజానికి ఎన్నికల ముందు ఫ్యాన్ పార్టీని పవన్.. అంశాలవారీగా చీల్చి చెండాడారు. డిప్యూటీ సీఎం అయ్యాక.. పాలనపై మీదే ఫోకస్ పెట్టి తన పని తాను చేసుకోపోతున్నారు. ఐతే వైసీపీ నుంచి మాత్రం విమర్శలు ఆగలేదు.కూటమిలో లుకలుకలు స్టార్ట్ అయ్యాయని.. పవన్ దూరం జరుగుతున్నారంటూ సోషల్‌మీడియా వేదికగా వైసీపీ ప్రచారం మొదలుపెట్టింది. ఐతే వాటిపై ఇన్నాళ్లు మౌనంగా ఉన్న పవన్.. అసెంబ్లీ సాక్షిగా విరుచుకుపడ్డారు. పాత పవన్‌ను గుర్తు చేశారు. అదే ఫైర్.. అదే దూకుడు.. తగ్గేదే లే, తగ్గింది లే అన్నట్లుగా పవన్ మాటలు వినిపించాయ్.అసెంబ్లీ సమావేశాల మొదటిరోజు 20 నిమిషాలు మాత్రమే సభకు హాజరైన వైసీపీ ఎమ్మెల్యేలు.. గందరగోళం క్రియేట్ చేశారు. స్పీకర్ పోడియం ఎదుట నిరసన తెలపడంతో పాటు.. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డగించే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత సభ నుంచి వాకౌట్ చేశారు. సభలో జగన్ తీరుపై.. పవన్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు.ప్రతిపక్ష హోదా రాదని ఫిక్స్ అవ్వాలంటూ చురకలు అంటించారు. దీనిపై వైసీపీ రియాక్ట్ అవగా.. శాసనసభ వేదికగా పవన్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల తీరు చూస్తే టెర్రరిజం గుర్తుకు వచ్చిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పేరెత్తి చెప్పకపోయినా.. వైసీపీ ప్రతీ





మాటకు కౌంటర్ ఇచ్చారు. పవన్ మాటలు.. ఫ్యాన్ పార్టీకి తగలాల్సినచోట తగినట్లు అనిపించాయ్.వైసీపీ చేసిన రచ్చకు తాను క్షమాపణ చెప్తున్నానంటూ.. ఫ్యాన్ పార్టీని దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు పవన్. ఇది రాజకీయంగా జనసేనకు కలిసివచ్చే అవకాశాలు లేకపోలేదు. కూటమి విషయంలో స్ట్రాంగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. పదేళ్లు కూటమిగానే ఉంటాం.. అధికారం తమదే అన్న పవన్ ఇప్పుడు మరో ఐదేళ్లు పెంచారు.కూటమి ప్రభుత్వం 15ఏళ్లు కొనసాగుతుందని చెప్పారు. ఎవరెవరో ఏదేదో మాట్లాడుతున్నారని.. ఏదీ పట్టించుకోమని అన్నారు. కూటమిలో లుకలుకలు అంటూ వైసీపీ చేస్తున్న ప్రచారానికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా.. కలిసే ఉంటామని కూటమిని నిలబెడతామని హామీ ఇచ్చారు.వైసీపీ విషయంలో ఎప్పటికీ తగ్గేదే లే అన్నట్లు పవన్ మాటలు వినిపించాయ్. ఎన్నికల ప్రచారంలో వైసీపీని నిలదీసిన పవన్.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కూడా అదే కంటిన్యూ చేస్తున్నారు. ప్రజావేదికల కూల్చివేతల నుంచి.. అమరావతి రైతులపై దాడు, చంద్రబాబు జైలు, కల్తీ లడ్డూ వరకు ప్రతీ విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఫ్యాన్ పార్టీని ఓ ఆట ఆడుకున్నారు పవన్ కల్యాణ్.వైసీపీ విషయంలో ఏ విషయం మర్చిపోయేది లేదని.. అన్నింటినీ నిలదీస్తాం, కడిగేస్తాం అన్నట్లుగా కనిపిస్తున్నారు. రాజకీయ వైరం మాత్రమే కాదు.. అంతకుమించి అన్నట్లుగా వైసీపీ మీద పవన్ యుద్ధం చేస్తున్నారా అనిపిస్తోంది కొన్నిసార్లు ! చంద్రబాబు అయినా వైసీపీ విషయంలో అంతో ఇంతో మౌనం వహిస్తున్నారేమో కానీ.. పవన్ మాత్రం అలా కనిపించడం లేదు.

## ధర్మవరం గ్రామంలో మురళీ రాజు పర్యటన..

నూతన గృహప్రవేశంలో ముదునూరి..



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి )స్టాఫ్ రిపోర్టర్** పత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం చెందిన 6వార్డ్ నెంబర్ యాళ్ల ఏసు సోదరి నూతన గృహ ప్రారంభించిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి వైస్ సర్పంచ్ బొల్లు సీతారామరాజు 3వార్డ్ నెంబర్ కుప్పిన శీను బొల్లు నాగేశ్వరరావు కోలా తాత బాబు జువ్వల దొరబాబు జువ్వల ముసలి దడాల నాగభూషణం ఇంటి వీర్రాజు భాస్కర్ సామ్యూల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** ప్రత్తిపాడు లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్య ప్రభ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి )స్టాఫ్ రిపోర్టర్** ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో గురువారం ఏలేశ్వరం మండలం రమణయ్యపేట స్కూల్లో పోలింగ్ బూత్ నందు ఓటు హక్కు వినియోగించుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం : పంచాయతీ కార్యదర్శి తన్నేటి నాగలక్ష్మి.

**ఇరగవరం ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి న్యూస్ :** ఇరగవరం మండలంలోని ఏలేటిపాడు గ్రామాన్ని పూర్తిస్థాయి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని పంచాయతీ కార్యదర్శి తన్నేటి నాగలక్ష్మి అన్నారు. తడి చెత్త పొడి చెత్త, పారిశుభ్యం నిర్వహణపై గ్రామ ప్రజలకు గడిచిన శనివారం అవగాహన కల్పిస్తున్న సందర్భంగా ప్రజా జ్యోతి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి మాట్లాడుతూ తడి చెత్తను పొడి చెత్తను ఇంటి దగ్గరకు పంచాయతీ గ్రీన్ వెహికల్స్ వచ్చినప్పుడు వాటిల్లో వేరువేరుగా వేయాలని ప్రజలకు అవగాహన కల్పించామని తద్వారా ఆ చెత్త నుండి సంపద సృష్టించడానికి వీలు కుదురుతుందని అన్నారు.ప్రజలు ఆరోగ్యం నిమిత్తం, గ్రామంలో ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ చేస్తున్నామని దానికి సర్పంచ్ గుడాల లక్ష్మి శ్రీనివాస్ సహకారం కూడా పూర్తిస్థాయిలో అందించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు.అలాగే గ్రామ ప్రజలు కూడా పంచాయతీ వారికి సహకరించి తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా వేయడంతో పాటు ఎక్కడపడితే అక్కడ చెత్తను రోడ్లపై వేయకుండా ఉండాలని, అలాగే ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి కుంటలు నిలవ లేకుండా చూసుకుని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## అంతు పట్టని జగన్ స్ట్రాటజీ

**విజయవాడ :** అనర్హత భయమే వైసీపీని అసెంబ్లీకి తీసుకొచ్చిందా.. అందుకే ఒక్కరోజు సమావేశాలకు మాత్రమే పరిమితం అయ్యారా.. అదే నిజం అయితే మళ్లీ ప్రతిపక్ష హోదా నినాదం ఎందుకు.. అసెంబ్లీలో జగన్ ఎపిసోడ్‌పై జరుగుతున్న చర్చ ఏంటి?కూటమి అధికారంలోకి వచ్చాక.. ఎప్పుడూ లేనంత ఆసక్తి రేపాయ్ ఈసారి అసెంబ్లీ సమావేశాలు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానని.. లేదంటే ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నిస్తూ ఉంటానని చెప్పిన జగన్.. బడ్జెట్ సమావేశాలకు హాజరు కావడమే దీనికి కారణం. సభకు వచ్చిన జగన్.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. గవర్నర్ ప్రసంగం జరుగుతున్న సమయంలో ఆందోళనకు దిగారు.పోడియం ఎదుట.. ప్రతిపక్ష పార్టీ హోదా ఇవ్వాలని నినాదాలు చేశారు. కొద్దిసేపు నిరసనలు చేసిన తర్వాత.. ప్రభుత్వం తీరు, గవర్నర్ స్పీచ్?కు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు. సభకు వచ్చినట్లే వచ్చిన జగన్.. 20 నిమిషాల్లోనే పార్టీ సభ్యులతో కలిసి వాకౌట్ చేయటం కొత్త చర్చకు కారణం అయింది. జగన్ అలా వచ్చి ఇలా వెళ్లడం ఇప్పుడు రాజకీయ రచ్చకు కారణం అవుతోంది. భయంతోనే జగన్ అసెంబ్లీకి వచ్చారంటూ అధికార పార్టీ నేతలు ఓ రేంజ్‌లో టార్గెట్ చేస్తున్నారు.నిజానికి అసెంబ్లీకి వైసీపీ హాజరుపై.. కొంతకాలంగా భారీ మాటల యుద్ధం జరుగుతోంది. స్పీకర్ చైర్‌లో డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు ఉండగా.. జగన్‌ను సభలో కూర్చొబెట్టాలని అధికార ఆశపడుతుంది అనడంలో ఎలాంటి అనుమానం లేదు. ఐతే తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేగాని సభకు రానంటూ జగన్ డిమాండ్ చేస్తున్నారు.దీంతో అధికార పార్టీ సరికొత్త అస్త్రాన్ని తెరమీదకు తీసుకవచ్చింది. 60 రోజులు సభకు రాకపోతే.. చట్టప్రకారం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తామని స్పీకర్ అయ్యన్నతో పాటు.. డిప్యూటీ స్పీకర్ రఘురామ వార్నింగ్ ఇచ్చారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అనర్హత ప్రమాదం నుంచి బయటపడాలంటే.. సభకు వచ్చి తీరాల్సిందేనని తేల్చి చెప్పారు.దీంతో రాజకీయం రసవత్తరంగా కనిపించింది. ఇలాంటి పరిణామాల మధ్య జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీకి హాజరై.. ప్రతిపక్ష హోదా నినాదం వినిపించి వెళ్లిపోయారు. జగన్ తీరుపై ఇప్పుడు అధికార పార్టీ మాటల యుద్ధం మొదలుపెట్టింది. 60రోజుల పాటు అసెంబ్లీకి రాకపోతే సభ్యత్వం కోల్పోతామనే భయంతోనే.. జగన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి సంతకాలు చేసి వెళ్లిపోయారంటూ టార్గెట్ చేస్తున్నారు.ప్రజాసమస్యల గురించి మాట్లాడకుండా ప్రతిపక్ష హోదా అడగడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్లలో ప్రతిపక్ష హోదా రాదని వైసీపీ నేతలు ఫిక్స్ అయితే బెటర్ అంటూ పవన్ కల్యాణ్ సెటైర్లు వేశారు. ఓవరాల్‌గా జగన్ రాక.. ఇప్పుడు ఏపీ రాజకీయాలను మరింత ఇంట్రస్టింగ్‌గా మార్చింది. ఇక అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన తర్వాత.. పార్టీ నేతలతో తాడేపల్లిలో భేటీ అయిన జగన్.. ప్రతిపక్ష హోదా ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని.. అసెంబ్లీకి వెళ్లడం కంటే.. జనాల్లోకి వెళ్లి పోరాడడం బెటర్ అని నేతలకు సూచించారు.అసెంబ్లీలో సంతకాలు చేసి.. అనర్హత పడకుండా వైసీపీ నేతలు జాగ్రత్త పడ్డారని.. ఇదంతా భయమే అని అధికార పార్టీ నేతలు వైసీపీ టార్గెట్‌గా విమర్శలు గుప్పిస్తున్నారు.

# హుస్నాబాద్‌లో ఓటు వేసిన మంత్రి ప్రభాకర్

**సిద్దిపేట :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా హుస్నాబాద్ టౌన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వేరు వేరు క్యూలైన్ల లో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టబద్రునిగా ఓటు హక్కు వినియోగించు కున్న.. మిగతా పట్టభద్రులు అందరి విధిగా ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ ఆధారంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణ కు రావాల్సిన ప్రాజెక్టు ల పై మాట్లాడారు. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బీఆర్ఎస్ పార్టీ మమ్మల్ని సంప్రదించలేదు రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదు.. ముఖ్యమంత్రి ప్రధాని వస్తే కలవడంలేదు, రాష్ట్ర మంత్రులు కేంద్ర మంత్రులను కలిసి ఏమేమి కావాలో అడుగుతలేరు అనే కారణంతో 10 సంవత్సరాలు నడిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి గారు, మంత్రులు ఎంపీలు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ఫెడరల్ సిస్టం లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృశ్య రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నాం. రాష్ట్రానికి రావాల్సిన ఏ ప్రాజెక్టు రాకపోయినా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి బాద్యులువారు ఆపుతున్నట్లు ప్రజలు భావించాల్సి వస్తుంది. ఇప్పటి వరకు మెట్రో మలిదశ ,మూసి ,నీతీతీ అవతల ట్రిపుల్ ఆర్ ,హైదరాబాద్ తాగు నీటి సమస్య ఇతర కార్యక్రమాలకు సంబంధించి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అంశాలకు సంబంధించి అనేకమైన ప్రాజెక్టులు కేంద్రానికి సమర్పించాం. కేంద్రం తెలంగాణ రాష్ట్ర విభజనకు సంబంధించిన హామీలు నెరవేర్చల్సి ఉంది. 10



సంవత్సరాలుగా బీఆర్ఎసక్ ప్రభుత్వం మిమ్మల్ని అడుగుత లేదని కారణం చూపారు. మేము కాలికి బట్ట కట్టుకొని కేంద్రం చుట్టూ తిరుగుతున్నాం. ఇవి రాకపోతే మా బాధ్యత అని ఉల్టా దాడి చేస్తున్నారు. కేంద్రంలో ఉన్న అధికార పార్టీ మంత్రులుగా మీరు ఈ రాష్ట్ర ప్రయోజనాల కనుగుణంగా రాష్ట్ర ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రానికి నిధులు తేవాల్సిందేనని అన్నారు. నిధులు తేకపోతే ఈ రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని అసమర్థులుగా చూస్తారు. మీరు బీఆర్ఎస్ బ పార్టీ వేరు కాదు అని గమనించాల్సి వస్తుంది. మీరు బిఆర్ఎస్ పార్టీ కలిసి ఇప్పుడు జరుగుతున్న పరిస్థితుల్లో ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తి అని ముందు నుండి చెబుతున్నాం. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి మేము తెలంగాణ ప్రభుత్వముగా ప్రతి రూపాయి జీఎస్టీ ప్రతి పన్ను రూపమలో ఎక్కడ తేడా రానివ్వడం లేదు. కానీ తెలంగాణ ప్రయోజనాలకు పై కూడా అంతే స్థాయిలో గట్టిగా కొట్లాడుతాం. తెలంగాణ కు ప్రతి ప్రాజెక్టు తేవాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి ది లేదంటే భవిషత్ లో తీవ్ర పోరాటాలు జరుగుతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా తీసుకున్న కుల సర్వే పై మొదటి వారంలో శాసన సభలో చట్టం చేసి రాజకీయ విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు చేసే తీర్మానాన్ని కేంద్రం ఎప్పుడైతే ఈ బీసీ కి సంబంధించి మీరు షెడ్యూల్లో మార్చుకున్నారో అదేవిధంగా దీనిని కూడా దాని మాదిరిగానే మార్చలిసిందే. రాజకీయ కారణం చూపిస్తే సరిపోదు. గుజరాత్ లో ప్రధాని స్టేట్మెంట్ ఉంది కానీ మాదిరిగానే రిజర్వేషన్లు ఇస్తున్నామని చెప్పారు. తప్పుడు ప్రచారాలు చేసి మత పరమైన పబ్బం గడుపుతున్నారు. క్రికెట్ లు పాకిస్తాన్ ఇండియా అంటూ రాజకీయాలు రెచ్చగొడుతున్నారు. మాకు తెలంగాణ ప్రయోజనాలు ప్రజల అభివృద్ధి ముఖ్యం. తమిళనాడు అన్ని రాజకీయ విభేదాలు ఉన్న అభివృద్ధి ప్రయోజనాలు విషయంలో అందరి మాట ఒక్క మాట మీద ఉంటారు. తెలంగాణకు సంబంధించిన ప్రయోజనాల విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తో కేంద్రంలో ఉన్న బీజేపీ కలిసి వచ్చి పెద్దన్న పాత్ర పోషించి నిధులు కేటాయించే ప్రయత్నం చేయాలి వారి బాధ్యత లేదంటే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు. కేటీఆర్ మాటలు వింటే నవ్వుతున్నారు. ఢిల్లీ లో కాంగ్రెస్ ఓడిపోతే ట్వీట్ చేస్తున్నారు.. పంటలు ఎండిపోతే ట్వీట్ చేస్తున్నారు. అందరూ మంచిగా ఉండలని సమృద్ధిగా వర్షాలు ఉండలని నిన్ననే శివరాత్రి మొక్కుకున్నాం. అందరూ మంచిగా ఉండలని మొక్కుకో వర్షాలకు ఎవరు ఏం చేయలేరు. ఈ ప్రభుత్వం తాగు సాగు నీటికి చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# భూ కబ్జాదారులను కాపాడుతూ పేదల కడుపు కొట్టాలని చూస్తారా

**బద్వేలు**

భూ కబ్జాదారుల ముడుపులకు అమ్ముడుపోయి పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించాలని రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తారా ఖబర్దార్ అంటూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి రెవిన్యూ అధికారులను హెచ్చరించారు పేదల ఇల్లు కూల్చి పెద్దలకు కట్టబెట్టాలనే రెవిన్యూ అధికారుల ప్రయత్నాన్ని విరమించుకోవాలని పేదలు వేసుకున్న చోటనే పట్టాలు ఇవ్వాలని రెవిన్యూ అధికారులకు వ్యతిరేకంగా ఏడవ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి దీక్షలో కూర్చున్న బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ కు దండ వేసి దీక్షలను ప్రారంభించి ప్రసంగించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశానానికి కాలనీకి సంబంధమే లేకపోయినప్పటికీ పేదలను ఇక్కడ ఉండనీయకూడదు అన్నటువంటి దుర్మార్గమైన ఆలోచనతో భూకబ్జాదారులు గ్రామస్తులను రెచ్చగొట్టి కాలనీవాసులకు గ్రామస్తులకు మధ్య గొడవలు సృష్టించారని, వీరికి మద్దతుగా రెవెన్యూ పోలీసు యంత్రాంగం దగ్గర ఉండి కాలనీలో శవాన్ని బూడుస్థాపన చేయడం ఇంతకంటే దౌర్భాగ్యమైన పరిస్థితి ఎక్కడా చూడలేదని వారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ స్మశానాలను కాపాడుతుందని, ప్రతి గ్రామంలో స్మశానాలను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు చేస్తున్నదని ఈ విషయం గుర్తించాలన్నారు. భూ కబ్జాదారులు తప్పుడు ప్రచారం చేసినంత మాత్రన అబద్ధం నిజం కాదన్నారు. భాకరాపేట సిపిఐ కాలనీ చుట్టూ ఆక్రమణలేనని అవి మీ కంటికి కనపరడలేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు బద్వేల్ పట్టణంలో నియోజకవర్గంలో వందల ఎకరాలు కబ్జాలకు గురైనటువంటి స్థలాలను సర్వే నెంబర్లతో సహా రెవెన్యూ అధికారులకు భారత కమ్యూనిస్టు పార్టీ తెలియజేయడం జరిగిందని ఇప్పటివరకు గత ప్రభుత్వంలో కబ్జాకు గురైనటు వంటి ప్రభుత్వ భూములను ఒక్క ఎకరమైన స్వాధీనం చేసుకున్నారా అని ప్రశ్నిస్తున్నాం ,గత ప్రభుత్వంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను రద్దుచేసి స్వాధీరపరచుకొనుటకు మీ పచ్చ ఇంకి పనిచేయడం లేదా ,లేక పచ్చ నోట్లకు అమ్ముడుపోయారా, నిలువ నీడలేని నిరుపేదలు ప్రభుత్వ భూమి రెండు సెంట్లు ఆక్రమించి చిన్నపాటి ఇల్లు కట్టుకొని ఎలాంటి మౌలిక వసతులు లేకపోయినప్పటికీ కాపురాలు చేస్తుంటే వారికి మౌలిక వసతులు కల్పించకపోవడంతో పాటు వారి ఇళ్ళను కూల్చాలని చూస్తారా ఖబర్దార్ రెవెన్యూ అధికారుల రా ,భాకరాపేట సిపిఐ కాలనీ లో నివసిస్తున్న పేద ప్రజల జోలికి వస్తే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలుస్తామని సిపిఐ గా హెచ్చరిక జారీ చేస్తున్నాం ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు జిల్లా ఉన్నతాధికా రులకు తప్పుడు సమాచారం ఇవ్వడం మానుకొని, ఎకరాలకు ఎకరాలు ఆక్రమించుకుని కోట్లు సొమ్ము చేసుకుంటున్న కబ్జా రాయుళ్లను అరెస్టు చేసి వారిపై కేసులు నమోదు చేయాలని ,వారు ఆక్రమించుకొని కోట్లు సమ్మేసుకున్నటువంటి ప్రభుత్వ భూమి స్వాధీన పరచుకోవా లని డిమాండ్ చేస్తున్నాం అలాగే పేద ప్రజలు ఎక్కడైతే నివాసం ఉంటున్నారో అక్కడ పట్టాలు మంజూరు చేసి పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తు న్నాం. లేనిపక్షంలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని వారు తెలిపారు ఈ దీక్షలకు మద్దతు తెలిపిన దళిత వేదిక జాతీయ నాయకులు రెడ్డన్న రాష్ట్ర నాయకులు నారాయణ మాట్లాడుతూ కాలనీలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని వీటిని అరికట్టడంలో పోలీస్ రెవెన్యూ యంత్రాంగం విఫలమన్నారు మీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ పోరాటానికి మద్దతుగా నిలుస్తామని వారు తెలిపారు.

## హైదరాబాద్లో బంగ్లాదేశీయుల అక్రమ కార్యకలాపాలు

**ఎమ్మెల్యే రాజా సింగ్ ట్వీట్**



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో మరోసారి బంగ్లాదేశీయులు అక్రమ కార్యకలాపాలు చేస్తూ పట్టుబడ్డారని ఎమ్మెల్యే రాజా సింగ్ ట్వీట్ చేశారు. ఆయన తన ట్వీట్లో "నకిలీ హిందూ పేర్లను ఉపయోగించి బంగ్లాదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్ నుంచి హైదరాబాద్లో రోహింగ్యాలు చొరబడ్డారు. అలాగే వారు ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్కతా వంటి ప్రధాన నగరాల్లో వ్యాపించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా, హైదరాబాద్ పాతబస్తీ అక్రమ బంగ్లాదేశీలు, రోహింగ్యాలకు బలమైన కోటగా మారింది. అక్రమంగా దేశంలోకి చొరబడిన వీరుసెక్స్ రాకెట్, మానవ అక్రమ రవాణాకు పాల్పడినట్లు ఈ రోజు వెల్లడైంది. ఇలాంటి ఘటనలపై పాతబస్తీలోని ముస్లిం నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఇది అందరూ ఆలోచించాల్సిన సమయం.. అక్రమ చొరబాట్లు కేవలం భద్రతకు ముప్పు మాత్రమే కాదు. హైదరాబాద్ భవిష్యత్తు పై దాడి. తెలంగాణ వ్యాప్తంగా అక్రమ చొరబాటుదా రులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడానికి ఐపీఎస్ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలి." అని తన ట్వీట్ ద్వారా ఎమ్మెల్యే రాజా సింగ్ డిమాండ్ చేశారు. కాగా బుధవారం సాయంత్రం హైదరాబాద్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ , సౌత్ జోన్ టీమ్, చాదర్ఘాట్, ఖైరతాబాద్ పోలీసులు ఏకకాలంలో చాదర్ఘాట్, ఖైరతాబాద్లోని అక్రమ వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించి (18) అక్రమ వలసదారులను అరెస్టు చేశారు. వీరంతా పశ్చిమ బెంగాల్ కు చెందిన వారిగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు.

# కొనసాగుతోన్న కాళేశ్వరం కమిషన్ విచారణ

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ , అన్నారం , సుందిళ్ల బ్యారేజీ నిర్మాణాల్లో అవకతవకలపై జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ విచారణ గడువును ప్రభుత్వం పొడిగించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గురువారం హైదరాబాద్లోని బీఆర్కే భవన్లో ఉన్న కమిషన్ కార్యాలయంలో బహిరంగ విచారణ పున: ప్రారంభమైంది. గురువారం నేటి విచారణకు గజ్వేల్ ఈఎన్సీ హరిరాంతో పాటు మాజీ ఈఎన్సీ (జనరల్) మురళీధర్, కాళేశ్వరం మాజీ ఈఎన్సీ వెంకటేశ్వర్లు ), మాజీ ఈఎన్సీ (సీడీవో) నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఇప్పటికే వారంతా కమిషన్ ఎదుట బహిరంగ విచారణకు హాజరై కమిషన్ అడిగిన ప్రశ్నలకు తమ స్టేట్మెంట్తో పాటు అఫిడవిట్లు కూడా సమర్పించారు. అయితే, అనూహ్యంగా అఫిడవిట్, విచారణలో చెప్పిన విషయాలకు ఎక్కడ పొంతన లేనట్లుగా కమిషన్ సభ్యులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వారిని మరోసారి విచారించాలంటూ కమిషన్ వారిని విచారణకు రావాలంటూ సమాచారం అందజేసింది. దీంతో ఈఎన్సీలు మరోసారి బహిరంగ విచారణకు హాజరయ్యారు. కాగా కాళేశ్వరం కమిషన్ ఇప్పటి వరకు 109 మందిని



విచారించింది. ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములైన ఇంజినీర్లు, సీసీ డిజైన్లు, ఓఅండ్ఎం ఇంజినీర్లు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులు సమర్పించిన అఫిడవిట్లపై బహిరంగ విచారణ పూర్తి చేసింది. క్షేత్రస్థాయిలో పని చేసిన ఇంజినీర్లు, ఇరిగేషన్శాఖకు సంబంధించి పూర్వ, ప్రస్తుత సెక్రటరీలు, కమిషన్ ఎదుట అఫిడవిట్లు దాఖలు చేసిన రిటైర్డ్ ఇంజినీర్లు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోల స్టేట్మెంట్లను రికార్డ్ చేసింది. మొత్తం 400 పేజీలతో నివేదికను సిద్ధం చేసినట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది.

# మదర్ డైరీ భూములమ్ముతున్నారు

**నల్గొండ :** నల్లగొండ రంగారెడ్డి జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం మదర్ డైరీ భూములను అమ్మి డైరీనీ నడిపే ప్రయత్నం ఇప్పుడున్న ఛైర్మెన్ చేస్తున్నాడు అని మాజీ ఛైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడలోనీ ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో నేను ఛైర్మెన్ గా నియామకం చేపట్టే సమయంలో రైతులకు మూడు నెలల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. దీనికి తోడు మున్సిపల్ బిల్లులు, కరెంటు బిల్లు కూడా పెండింగ్ లో ఉన్నాయి. అలాంటి పరిస్థితి లో ఉన్న డైరీలో 5 కోట్ల నిధులతో మిషనరీస్ ను అరేంజ్ చేసి మదర్ డైరీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశామని తెలిపారు. మదర్ డైరీలో 250 మంది ఎంప్లాయిస్ ను పర్మినెంట్ చేశాడు అంటూ నాపై అభియోగాలు లేపడం చాలా విచారకరం. ఒక ఉద్యోగ నియామకం చేపట్టాలంటే బోర్డు మెంబర్స్, డైరెక్టర్స్, ఏ ఓ ఇలా అనేక మంది ఆమోదం పొందిన తరువాత నే వారిని పర్మినెంట్ చేస్తారు. కానీ కొందరు నాపై అసత్య ప్రచారం చేస్తున్నారు. దీన్ని మానుకోవాలి అన్నారు. డైరీ లో ఉన్న నిధులను ఉపయోగించి ఉత్పత్తుల ద్వారా వచ్చిన ఆదాయంతో డైరీని నడపాలి తప్పా డైరీ ఆస్తులను అమ్మే పరిస్థితి కుదరదు అని హెచ్చరించారు. డైరీ పై ఉన్నటువంటి ఆస్తుల విలువ రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇలాంటి ఆలోచనలు మానుకోవాలి. డైరీ ఆదాయాన్ని పెంచే మార్గాలు ఆలోచించి రైతులను, ఉద్యోగస్తులకు కాపాడుకోవాల్సిన అవసరం ఇప్పుడున్న ఛైర్మెన్ పై ఉంది అని పేర్కొన్నారు.

## మహిళపై అత్యాచారం, హత్య

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా లో దారుణం జరిగింది. సదాశివపేట శంభు లింగేశ్వర ఆలయం వెనకాల మహిళా మృతదేహం లభ్యమయింది. మహిళను అత్యాచారం చేసి హత్య చేసినట్లు స్థానికల అనుమానం. వస్త్రాలు లేకుండా, తలపై బండరాయితో కొట్టినట్లు మహిళ మృతదేహం పడివుంది. మహిళను దుండగులు రాత్రి అత్యాచారం, హత్య చేసి పారిపోయినట్లు అనుమానం. స్థానికులు పోలీసులకు, కుటుంబం సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న సదాశివపేట పోలీసులు, క్లూస్ టీం విచారణ ప్రారంభించారు. మృతదేహం నంది కంది గ్రామానికి చెందిన సార లక్ష్మిగా పోలీసులు గుర్తించారు.

## పౌల్ట్రీ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా ప్రోటీన్ డే

**హైదరాబాద్ :** మన శరీర ఎదుగుదలలో, ఆరోగ్యం విషయంలో ప్రొటీన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రొటీన్ అనేది శరీర నిర్మాణానికి, ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తుందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షులు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు. ప్రపంచ ప్రొటీన్ దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్లోని సంస్థ కార్యాలయంలో పౌల్ట్రీ ఇండియా, ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్(ఐపీఈఎంఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ దేశంలో 73 శాంతి మంది ప్రొటీన్ లోపంతో బాధపడుతున్నారని జనాభాలో 17 శాతం మంది తక్కువ బరువు, వాటివల్ల కలిగే సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రతిరోజూ ఒక కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ తీసుకోవాలని సిఫారసు చేసిందని ఒక గుడ్డు సగటున 6 గ్రాముల ప్రొటీన్ను అందిస్తుందని అన్నారు. గుడ్డులో అత్యంత విశేషమైన పోషకాలు లభ్యమవుతాయని అందువల్ల ప్రతి ఒక్కరు రోజు ఒక గుడ్డు తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## మార్కెట్ లోకి మల్టీ యుటిలిటీ ఈ స్కూటర్

**హైదరాబాద్ :** ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ న్యూమెరస్ మోటార్స్ ... మల్టీ యుటిలిటీ ఈ స్కూటర్ అందుబాటులోకి తీసుకువచ్చింది. హైదరాబాద్ తాజ్ డెక్కన్ హోటల్ లో న్యూమెరస్ మోటార్స్ ఈవీ స్కూటర్ వైస్ ప్రెసిడెంట్ సౌందరరాజన్ లాంచ్ చేశారు. అత్యాధునిక ఫీచర్ల తో రూపొందించిన ఇవి స్కూటర్ డ్యుయల్ బ్యాటరీతో పనిచేస్తుందని ఒకసారి ఛార్జింగ్ చేస్తే 140 కిలోమీటర్లు ప్రయాణించవచ్చునన్నారు. ప్రస్తుతం 14 నగరాల్లో తమ నెట్వర్క్ విస్తరించామని.. 2026 నాటికి 170 మంది షోరూములు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

## కన్నుల పండుగల శివపార్వతుల కళ్యాణం

**భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు**

**సంధ్యావేళలో ఘనంగా శివపార్వతుల రథోత్సవం.**





**తుగ్గలి :** తుగ్గలి మండల పరిధిలోని గల చెన్నంపల్లి గ్రామం నందు శివపార్వతుల కళ్యాణం పంచభూతాల సాక్షిగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కన్నుల పండుగల గురువారం రోజున నిర్వహించారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని వేకువజాము నుండే శివునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించిన అనంతరం వీరారెడ్డి, గుర్రప్ప దంపతుల ఆధ్వర్యంలో శివపార్వతులకు వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై,ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం కందుల వ్యాపారస్తులు దస్తగిరి భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చెన్నంపల్లి గ్రామ నీటి సంఘం అధ్యక్షులు సప్లయర్ గోపాల్ రెడ్డి శివపార్వతుల కళ్యాణానికి మరియు రథోత్సవ అలంకరణకు రెండున్నరకు క్వింటాళ్ల పూలను అందజేశారు. సాయంకాలం 5 గంటలకు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శివపార్వతుల రథోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఐక్యమత్యంతో శివపార్వతుల కళ్యాణం మరియు రథోత్సవం కన్నుల పండుగల చెన్నంపల్లి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి,మా భాష,రామయ్య,గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి కొత్తపల్లి రైల్వే స్టేషన్




**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా వాసులు ఏళ్లుగా ఎదురు చూస్తున్న కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే పనుల్లో భాగంగా ఈ మార్గంలోని రైల్వేస్టేషన్లు కొత్త సొబగులు సంతరించుకున్నాయి. కీలకమైన కొత్తపల్లి రైల్వే స్టేషన్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. వచ్చే నెలలో ఈ స్టేషన్ దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ స్టేషన్ ప్రారంభంతో జిల్లా వాసుల కల త్వరలో నెరవేరబోతుందని సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న నటుడు సందీప్ కిషన్

**ఇంద్రాకిలాద్రి :** విజయవాడ ఇంద్రకీలాద్రి పై అమ్మ వారిని హీరో సందీప్ కిషన్ దర్శించుకున్నారు. సందీప్ కిషన్ కొత్త సినిమా మజాకా మూవీ హిట్ అయిన సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అమ్మ వారి ఆశీస్సులు ఎప్పుడు ఉండాలని కోరుకున్నాను. మూవీకి మంచి రెస్పాన్స్ వస్తుందని అన్నారు. తరువాత అయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు

# వేసవికాలంలో పుచ్చకాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..



సమ్మర్ వచ్చింది అంటే చాలు మనకు మార్కెట్లలో ఎక్కడ చూసినా కూడా పుచ్చకాయలు ఎక్కువ మొత్తంలో కనిపిస్తూ ఉంటాయి. ఈ పుచ్చకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి అన్న విషయం తెలిసిందే. ముఖ్యంగా సమ్మర్ లో వచ్చే చాలా రకాల సమస్యల నుంచి బయట పడేస్తాయి. వేసవి తాపం నుంచి రక్షించే పండ్లలో పుచ్చకాయ మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. చల్లదనంతో పాటు, తాజాగా తినగలిగే పండు ఇది. ఇందులో చాలా పోషకాలు ఉంటాయట. వీటి విత్తనాలు కూడా చాలా రకాల ప్రయోజనాలను చేకూరుస్తాయట. పుచ్చ గింజలు ఐరన్, పొటాషియం, విటమిన్లతో నిండి ఉంటాయని చెబుతున్నారు. పుచ్చ పండుతో పాటు గింజలను తినడం వల్ల అనేక రకాలైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చట. మలబద్ధకం ఉన్నవాళ్లు ప్రతిరోజూ తింటే సమస్య తగ్గుతుంది. పెదవుల్లో తేమ తగ్గకుండా కాపాడుతుందట. ఈ పండులో ఉన్న నీటి శాతం వల్ల మూత్రం సరిగ్గా రానివారు, మూత్ర విసర్జనలో మంట ఉన్నవారికి పుచ్చకాయ చక్కని ఔషధంగా పనిచేస్తుందని చెబుతున్నారు. అలాగే పుచ్చపండు గింజలు యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయట. పుచ్చకాయలను తరచూ తీసుకోవడం వల్ల చర్మ క్యాన్సర్, ఇన్ఫెక్షన్ వంటి చర్మ సమస్యలు తగ్గుముఖం పడతాయట. అలాగే ఈ కాయ వడదెబ్బ బారినపడి శరీరం నిస్తేజం కాకుండా కాపాడుతుందట. సౌందర్య పోషకంగా కూడా పుచ్చకాయ రసం ఉపయోగపడుతుందట. వేసవి కారణంగా కమిలినట్లు తయారయ్యే చర్మానికి చల్లని పుచ్చకాయ గుజ్జు రాస్తే చర్మం నిగారింపును సంతరించుకుంటుందట. గ్లాసు పుచ్చకాయ రసంలో స్పూన్ తేనె కలిపి ప్రతిరోజు తీసుకుంటే గుండె జబ్బులు, మూత్ర పిండాల సమస్యలు తగ్గుతాయని చెబుతున్నారు. పుచ్చపండు గింజల్లో మెగ్నీషియం పుష్కలంగా ఉండటం వల్ల గుండె పనితీరు మెరుగుపడుతుందట. అంతేకాదు, గుండె సంబంధిత వ్యాధులు, హైపర్ టెన్షన్లు తగ్గి, జీవక్రియ సజావుగా జరుగుతుందని చెబుతున్నారు. అయితే పుచ్చకాయ మంచిదే కానీ అలా అని ఎక్కువ మొత్తంలో తీసుకోకూడదని చెబుతున్నారు.

## పచ్చిబఠానీలు ప్రయోజనాలు



పచ్చి బఠానీలు పోషకాలకు నిలయం. ఇందులో విటమిన్ సి, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. బఠానీలలో కరిగే ఫైబర్ కూడా సమృద్ధిగా లభిస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిని సాధారణీకరిస్తుంది. తద్వారా మీరు గుండె సంబంధిత వ్యాధులను నివారించవచ్చు. పచ్చి బఠాణీలు ఎర్రరక్త కణాలు వృద్ధిచెందడంలో, శరీరం అంతటికీ ప్రాణవాయువును అందజేయడంలో తోడ్పడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తాయి.బఠాణీలు తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. తరచుగా బఠాణీలు తినేవారికి క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ. వీటిలో ఉన్న సెపోనిన్స్ ద్రవ్యాలు క్యాన్సర్ నుంచి రక్షణనిస్తాయి. బఠాణీల్లో ఉన్న యాంటీబాక్టీరియల్, యాంటీఫంగల్ గుణాలు శరీరంలో చేరిన సూక్ష్మ క్రిములను నశింపచేస్తాయి. పచ్చి బఠానీలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. శరీరంలో ఐరన్ లోపం వల్ల అలసట, బలహీనత, అనేక సమస్యలు వస్తాయి. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో పచ్చి బఠానీలతో తయారు చేసిన వంటకాలను తప్పనిసరిగా చేర్చుకోవాలి. ఇది శాఖాహారులకు ఇనుము మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఏర్పాటుకు సహాయపడుతుంది. శీతాకాలంలో బరువు తగ్గడం చాలా కష్టంగా అనిపిస్తుంది. అటువంటి పరిస్థితిలో, మీరు పచ్చి బఠానీలను మీ ఆహారంలో భాగం చేసుకోవచ్చు. దీనిలో తగినంత పరిమాణంలో ప్రోటీన్ లభిస్తుంది. ఇది కాకుండా, పచ్చి బఠానీలలో ఇనుము, ఫోలేట్, విటమిన్ ఎ, భాస్వరం కూడా ఉంటాయి. ఇది కండరాల బలాన్ని ప్రోత్సహిస్తుంది.

## అరటిపండు తింటే బరువు తగ్గుతారా?



సీజన్ తో సంబంధం లేకుండా అన్ని సీజన్లో లభించే ఏకైక పండు అరటిపండు. ఈ అరటి పండును చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరూ ఇష్టపడి తింటూ ఉంటారు. అయితే ఈ అరటి పండు ని కొంతమంది ఎప్పుడో ఒకసారి తింటే మరి కొందరు మాత్రం తరచుగా తింటూ ఉంటారు. అరటి పండును ఉపయోగించి చాలా రకాల స్వీట్లు కూడా తయారు చేస్తూ ఉంటారు. జ్యూస్, స్మూతీలు, స్వీట్స్, షేక్స్ వంటివి తయారు చేస్తారు. ఇందులో ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి. అరటిపండులో పోషకాలు మెండుగా ఉంటాయి. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది చాలా రకాల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుందట. అలాగే అరటిలో సహజ చక్కెర అధికంగా ఉంటుందట. కాబట్టి రోజు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా మెగ్నీషియం, విటమిన్ బి6, ఫాస్పరస్ వంటి విటమిన్లు, ఖనిజాల గని అని చెబుతున్నారు. అరటిపండు తినడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుందట. అరటిపండు తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుందట. అరటి పండులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయట. అలాగే ధమనులలో పేరుకుపోయిన కొవ్వును కరిగించి బయటకు పంపడంలో సహాయపడుతుందట. అరటిపండు తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం కూడా తగ్గుతుందని చెబుతున్నారు. అరటిపండ్లలో కాల్షియం, మెగ్నీషియం లభిస్తాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయట. దీన్ని తినడం వల్ల ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని, ఎముకల బలం కోసం రోజుకి కనీసం ఒక అరటిపండు తినాలని చెబుతున్నారు. అలాగే అరటిపండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుందట. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుందట. ఇందులో పెక్టిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కడుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుందట. అలాగే మలబద్ధకాన్ని కూడా నివారిస్తుందట. సాధారణంగా బరువు తగ్గాలనుకునేవారికి అరటిపండు బెస్ట్ ఆప్షన్ అని చెప్పాలి. రోజూ అరటిపండు మితంగా తింటే బరువు తగ్గవచ్చట. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల ఆకలి అదుపులో ఉంటుందట. కేలరీల సంఖ్య కూడా తక్కువగా ఉంటుందట. అరటిపండులో సహజ తీపి ఉంటుంది. ఇది తినడం వల్ల సహజ తీపి తినాలనే కోరిక ఉండదట. రోజు బ్రేక్ ఫాస్ట్ తర్వాత దీనిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు మీ శరీరానికి అందుతాయట. అలాగే వ్యాయామానికి ముందు అరటిపండు తినడం మంచిదని చెబుతున్నారు. అరటిపండు తినడం వల్ల తక్షణ శక్తి లభింస్తుందట. రోజుకి ఒక అరటిపండు తింటే సరిపోతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు..



## పొట్ట సమస్యలు తగ్గాలి అంటే!

ప్రస్తుత రోజుల్లో చాలామంది కడుపుకి సంబందించిన చాలారకాల సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. మలబద్ధకం,అజీర్ణం, కడుపులో మంట కడుపు నొప్పి వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఇలా పొట్టకు సంబంధించిన సమస్యలతో బాధపడేవారు ఇప్పుడు చెప్పబోయే చిట్కాను పాటించాలని చెబుతున్నారు. ఇంతకీ ఆ చిట్కా ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ప్రస్తుతం ఎక్కువ మంది మలబద్ధక సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. మలం విసర్జించేటప్పుడు నొప్పితో పాటు కొన్నిసార్లు రక్తం కూడా వస్తూ ఉంటుంది. మలబద్ధక సమస్య ఉన్నవారికి ఫ్రీగా మోషన్ అవ్వదు. మల విసర్జన చాలా కష్టంగా ఉంటుందట. ఈ సమస్యతో బాధపడేవారు వారానికి ఒకటి రెండు సార్లు మాత్రమే మల విసర్జనకి వెళ్తారు. అలా వెళ్ళినప్పుడు ప్రత్యక్ష నరకం చూస్తూ ఉంటారు. గంటలకొద్దీ బాత్రూంలో ఉంటారు. అయితే మలబద్ధకం సమస్యలు అధిగమించడానికి చాలామంది మార్కెట్లో దొరికే రకరకాల మెడిసిన్స్ ఉపయోగిస్తూ ఉంటారు. మరి ఆ మల బద్ధకం సమస్య నుంచి బయట పడాలంటే ఏమి చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పాలను నెయ్యితో కలిపి తీసుకోవడం వల్ల మల బద్ధకాన్ని తగ్గించుకోవచ్చట. పాలు, నెయ్యి కలిపి తాగడం వల్ల జీర్ణ వ్యవస్థను మెరుగు పర్చడమే కాకుండా పేగుల కదలిక మెరుగుపడుతుందట. సరైన సమయంలో ఈ మిశ్రమాన్ని తాగితే మంచి ఫలితాలు ఉంటాయట. ?మలబద్ధకానికి చెక్ పెట్టడం కోసం ముందుగా ఒక గ్లాస్ పాలు తీసుకుని బాగా మరగించాలని చెబుతున్నారు. ఆ తర్వాత కాస్త చల్చార్చి గోరు వెచ్చగా ఉన్నప్పుడు ఒక స్పూన్ స్వచ్ఛమైన నెయ్యిని పాలలో కలపాలి. బాగా కలిపి గోరు వెచ్చగా ఉన్నప్పుడే నెమ్మదిగా తాగాలి. ఇలా చేయడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గిపోతుందట. అంతేకాకుండా పొట్టలో పేరుకుపోయిన చెడు అంతా బయటకు వచ్చేస్తుందట. పాలు, నెయ్యి కలయిక జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. పాలలో కాల్షియం, మెగ్నీషియం ఉంటాయి. ఇవి పేగుల పనితీరును మెరుగుపరుస్తాయట. నెయ్యిలో ఉండే కొవ్వు ఆమ్లాలు ప్రేగుల కదలికను పెంచుతాయట. ఇది మలాన్ని సులభంగా తొలగించడంలో సహాయపడుతుందట. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయట. నెయ్యి సహజ కందెనగా పనిచేస్తుందట. పేగు లోపల మలం వెళ్ళడానికి వీలు కల్పిస్తుందట. దీంతో మలబద్ధక సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందట. పేగులలో వాపు, చికాకు లేదా గ్యాస్ సమస్య ఉంటే , పాలు, నెయ్యి మిశ్రమం బెస్ట్ ఆప్షన్. ఈ మిశ్రమం తాగడం వల్ల పేగు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. నెయ్యిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి పేగు మంటను తగ్గిస్తాయి. పాలు జీర్ణసమస్యలకు చెక్ పెడతాయి. ఈ కలయిక జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. పేగుల్ని ఆరోగ్యంగా ఉంచుతుందట. ఈ మిశ్రమాన్ని ఉదయం లేదా రాత్రి పడుకునే ముందు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుందట. నిద్రపోయే ముందు దీన్ని తాగడం వల్ల, రాత్రంతా శరీరంలో పనిచేస్తుందట. అలాగే పేగులకు ఉపశమనం కలిగిస్తుందట. మరుసటి రోజు మలవిసర్జన సమయంలో ఎటువంటి ఇబ్బంది ఉండదట.

## బిజినెస్

# బంగారానికి ధరల దెబ్బ

### పన్ను ఎగవేతదారులపై ఐటీ నజర్



గడిచిన రెండు ఆర్థిక సంవత్సరాల్లో (2022-23, 2023-24) పన్ను మినహాయింపుల్లో అవకతవకలకు పాల్పడినట్లుగా అనుమానిస్తున్న 40,000 మంది పన్ను చెల్లింపుదారులపై ఐటీ శాఖ నిఘా పెట్టింది. టీడీఎస్ (మూలస్థానంలో పన్ను వసూలు) క్లెయిమ్స్‌లో అవకతవకతలను గుర్తించేందుకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) సమగ్రమైన 16 అంచెల వ్యూహాన్ని రూపొందించింది. అనుమానిత పన్ను చెల్లింపుదారుల ఐటీ రిటర్నులను పునఃసమీక్షించేందుకు ఆదాయపు పన్ను శాఖకు చెందిన డేటా అనలిటిక్స్ బృందం ఇప్పటికే జాబితాను సిద్ధం చేసినట్లు తెలిసింది. తొలుత వారికి నోటీసు పంపి, వారి రిటర్నుల్లో ఏమైనా తప్పులుంటే సరిదిద్దుకునేందుకు ఓ అవకాశం ఇవ్వనున్నట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. తరచుగా ఇలాంటి తప్పులకు పాల్పడుతున్నవారిపై, ముఖ్యంగా ముందస్తు పన్ను చెల్లింపులు- పన్ను మినహాయింపుల్లో వ్యత్యాసం ఉన్న కేసులు, మినహాయింపుదారు వివరాల్లో తరచుగా సవరణలు జరుగుతున్న సందర్భాలపై ఐటీ డిపార్ట్‌మెంట్ ప్రధానంగా దృష్టిసారించనున్నట్లు సమాచారం.

### ఇన్ఫోసిస్ ఉద్యోగులకు 20 శాతం వేతనం పెంపు




దేశంలోనే రెండో అతిపెద్ద ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు తీపికబురు అందించింది. అర్హులైన ఉద్యోగులకు వేతనాలు పెంచుతున్నట్లు తెలిపింది. ఉద్యోగులకు సగటున 5 నుంచి 8 శాతం వరకు జీతాన్ని పెంచినట్లు తెలుస్తోంది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు 20 శాతం వేతనాలు పెంచినట్లు జాతీయ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఉద్యోగులను మూడు విభాగాలుగా వర్గీకరించింది.. సంస్థ లక్ష్యాలను అందుకున్న వారికి 5-7 శాతం జీతాన్ని పెంచింది. అంతకంటే మెరుగ్గా పని చేసిన వాళ్లకు 7-10 శాతం, అత్యుత్తమ ప్రదర్శన చూపిన వారికి 10-20 శాతం వరకు వేతనం పెంచింది. మరోవైపు అతి తక్కువ పనితీరు కనబర్చిన ఉద్యోగులకు జీతాన్ని పెంచలేదని తెలుస్తోంది. నూతన వేతన పెంపు జనవరి ఒక్కటో తేది నుంచే అమల్లోకి వచ్చింది. చివరి సారిగా 2023 నవంబర్‌లో వేతన పెంపుదల చేసింది.

### సగానికి తగ్గిన దిగుమతులు..!

పేద, సామాన్యులకు బంగారం ధరలు అందుబాటులో లేకుండా పోవడంతో పసిడికి డిమాండ్ పడిపోతోంది. దీంతో దిగుమతులు సగానికి తగ్గనున్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో బంగారం దిగుమతులు 15 టన్నులకు పరిమితం కానుందని రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. ఏడాది క్రితం నాటి దిగుమతులతో పోల్చితే 85 శాతం క్షీణించి.. 20 ఏళ్ల నాటి కనిష్ట స్థాయికి పడిపోవచ్చని అంచనా వేసింది. ఈ ఏడాది జనవరిలోని 30-35 టన్నుల దిగుమతులతో పోల్చితే దాదాపుగా సగానికి క్షీణించొచ్చని విశ్లేషించింది. అంతర్జాతీయ బులియన్ మార్కెట్‌లో సోమవారం ఔన్స్ ధర రికార్డ్ స్థాయిలో 2,956 డాలర్లకు ఎగిసింది. అధిక ధరల కారణంగా డిమాండ్ భారీగా తగ్గింది. అమెరికా వాణిజ్య సుంకాల దాడికి తోడు ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక ఆందోళనలు బంగారం ధరలకు ఆజ్యం పోస్తున్నాయి. వీటికి తోడు డాలర్‌తో రూపాయి మారకం విలువ భారీగా క్షీణించి పసిడి ధరలను ఎగిసిపడేలా చేస్తోన్నాయి. 2025 జనవరిలో బంగారం దిగుమతులు 30-35 టన్నులకు పడిపోయి.. ఆరు నెలల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత నెలలో డిమాండ్ మరింత సన్నగిల్లిందని రిద్దిసిద్ధి బులియన్స్



మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీరాజ్ కొఠారి పేర్కొన్నారు. దేశీయంగా డిమాండ్ తక్కువగా ఉండటం, రికార్డు స్థాయిలో పెరిగిన ధరల కారణంగా ఈ నెలలో బంగారం దిగుమతులు 50 శాతం తగ్గొచ్చన్నారు. దేశంలో వివాహాల సీజన్ కొనసాగుతున్నప్పటికీ డిమాండ్ తక్కువగానే ఉందన్నారు. ధరలు పెరగక ముందు కొన్ని బ్యాంక్‌లు దిగుమతి చేసుకున్న బంగారాన్ని తిరిగి అమెరికాకు పంపిస్తున్నాయన్నారు. దీంతో అధిక రాబడులను పొందుతున్నాయన్నారు. భారత్‌లోని ఆభరణాల తయారీదారుల కోసం టోకుగా ఒక్క ఔన్స్‌పై 23 డాలర్ల తగ్గింపును అందిస్తోన్నాయన్నారు.

# తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ రెడీ

బుల్లెట్ రైలు గంటకు 450 కి.మీ వేగంతో నడుస్తుంది. హైపర్‌లూప్‌లోని రైళ్లు ఏకంగా గంటకు 1100 కిలోమీటర్ల వేగంతో నడుస్తాయి. ఇప్పుడు దేశంలోనే తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ పూర్తిగా రెడీ అయింది. దీన్ని ఐఐటీ మద్రాస్ తయారు చేసింది. ఈ ట్రాక్ పొడవు 410 మీటర్లు. దీన్ని ఐఐటీ మద్రాస్ క్యాంపస్‌లోనే నిర్మించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి భారత రైల్వేశాఖ ఆర్థిక సహాయం అందించింది. ఐఐటీ మద్రాస్ విద్యార్థులు 'ఆవిష్కార్ హైపర్‌లూప్' పేరుతో ఒక బృందంగా ఏర్పడి ఈ హైపర్ లూప్ ట్రాక్‌ను తయారు చేశారు. ఇందులో 11 కోర్సులకు చెందిన 76 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ హైపర్‌లూప్ ట్రాక్‌పై త్వరలో ట్రయల్ రన్‌లు ప్రారంభమవుతాయి. ఈ ట్రయల్స్ సక్సెస్ అయితే ఈ అత్యాధునిక ప్రజా రవాణా వ్యవస్థను మనదేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున వినియోగంలోకి తీసుకురావచ్చు. 'హైపర్ లూప్' అంటే ప్రత్యేకమైన వాక్యూమ్ ట్యూబ్. ఈ ట్యూబ్‌లో ప్రత్యేకమైన రైల్వే ట్రాక్ ఉంటుంది. "హైపర్‌లూప్ ట్యూబ్‌లోని 'లూప్' అంటే అత్యల్ప గాలి పీడనంతో కూడిన ట్యూబ్. పాడ్ అనే మరో భాగం కూడా ఇందులో ఉంటుంది. ఇది రైలు బోగీ లాంటి వాహనం. టెర్మినల్ అంటే హైపర్‌లూప్ బోగీలు ఆగే ప్రదేశం. హైపర్ లూప్ ట్రాక్‌పై నుంచి అధిక వేగంతో రైలు దూసుకుపోతుంది. దీనివల్ల ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా రైళ్లను నడిపే అవకాశం కలుగుతుంది. ఫలితంగా ప్రయాణికులకు ఎంతో సమయం ఆదా అవుతుంది. రైలు వేగం పెరుగుతుంది. అతి తక్కువ సమయంలోనే గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు. ఢిల్లీ నుంచి ముంబైకి, ముంబై నుంచి పూణేకు, హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం అరగంటలోనే మనం చేరుకోవచ్చు. వాక్యూమ్ ట్యూబ్‌లో ప్రయాణం జరగడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా తగ్గిపోతాయి. ఈ వాక్యూమ్ ట్యూబ్‌లోని రైలులో ప్రయాణించే వారి కోసం ఆక్సిజన్ వసతి, వెంటిలేషన్ సౌకర్యం ఉంటాయి. కాబట్టి ఇందులో సేఫ్‌గా ప్రయాణించొచ్చు. దేశంలోనే తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ వీడియోను తాజాగా భారతదేశ రైల్వే మంత్రిత్వ శాఖ ఎక్స్ వేదికగా విడుదల చేసింది.



# పాకిస్తాన్‌కు చెత్త రికార్డు.. ప్రపంచంలోనే తొలి జట్టుగా



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో కనీసం ఒక్క మ్యాచ్ అయినా గెలవాలన్న పాకిస్తాన్ ఆశలపై వరణుడు నీళ్లు చల్లాడు. వర్షం కారణంగా పాక్- బంగ్లాదేశ్ మధ్య గురువారం జరగాల్సిన మ్యాచ్ రద్దైపోయింది. ఫలితంగా ఇరుజట్లకు చెరో పాయింట్ వచ్చింది. ఈ క్రమంలో డిఫెండింగ్ చాంపియన్‌గా ఈ వన్డే టోర్నమెంట్ బరిలో దిగిన పాకిస్తాన్ పేరిట ఓ చెత్త రికార్డు నమోదైంది. అదేమిటంటే.... కాగా 2017 తర్వాత చాంపియన్స్ ట్రోఫీ టోర్నీ జరగటం ఇదే తొలిసారి. నాడు టైటిల్ గెలిచిన పాకిస్తాన్ ఈసారి ఈ మెగా ఈవెంట్ ఆతిథ్య హక్కులను సంపాదించింది. తద్వారా వన్డే వరల్డ్‌కప్-2023లో చెత్త ప్రదర్శన కనబరిచినా ఆతిథ్య జట్టు హోదాలో నేరుగా అర్హత సాధించింది. ఇక ఈ టోర్నీలో పాక్‌తో పాటు గ్రూప్-'ఎ'లో భారత్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్.. గ్రూప్-'బి' నుంచి ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, అఫ్గనిస్తాన్, ఇంగ్లండ్ భాగమయ్యాయి. ఫిబ్రవరి 19న ఈ టోర్నమెంట్ మొదలుకాగా.. తొలి మ్యాచ్లో పాకిస్తాన్-న్యూజిలాండ్ తలపడ్డాయి. ఇందులో కివీస్ జట్టు గెలిచింది.

**రెండు ఓటములు.. సెమీస్ ఆశలు గల్లంతు**

పాకిస్తాన్ దాయాది టీమిండియాతో పోరులోనూ ఓడిపోయింది. ఈ క్రమంలో సెమీస్ చేరే అవకాశాన్ని పోగొట్టుకున్న రిజ్వాన్ బృందం.. కనీసం ఆఖరి మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు నిలుపుకోవాలని భావించింది. లీగ్ దశలో చివరగా బంగ్లాదేశ్‌తో గురువారం మ్యాచ్ ఆడేందుకు సిద్ధం కాగా.. వర్షం రూపంలో చేదు అనుభవం ఎదురైంది. రావల్పిండిలో ఎడతెగని చినుకుల కారణంగా టాస్ పడకుండానే పాక్- బంగ్లా మ్యాచ్ ముగిసిపోయింది. ఈ క్రమంలో నిబంధనల ప్రకారం ఇరుజట్లకు చెరో పాయింట్ వచ్చింది. దీంతో గ్రూప్-'ఎ' పాయింట్ల పట్టికలో అట్టడుగున నాలుగో స్థానంతో టోర్నీని ముగించింది. బంగ్లాదేశ్‌తో సమానంగా ఒక పాయింట్ సాధించినప్పటికీ నెట్ రన్‌రేటు పరంగా పాక్ వెనుకబడి ఉండటం ఇందుకు కారణం.

**పాకిస్తాన్ చెత్త రికార్డు.. ప్రపంచంలోనే తొలి జట్టుగా**

ఈ నేపథ్యంలో చాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో గ్రూప్ దశ (2002 నుంచి) ప్రవేశపెట్టిన తర్వాత.. ఒక్క విజయం కూడా సాధించకుండా.. అదే విధంగా పాయింట్ల పట్టికలో ఆఖరున నిలిచిన తొలి జట్టుగా పాకిస్తాన్ చెత్త రికార్డు మూటగట్టుకుంది. ఓవరాల్‌గా ఈ జాబితాలో కెన్యా తర్వాత రెండో స్థానంలో నిలిచింది. 2000 సంవత్సరంలో చాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమిచ్చిన కెన్యా ఒక్కటీ గెలవకుండానే నిష్క్రమించింది. ఇదే కాకుండా డిఫెండింగ్ చాంపియన్ హోదాలో చాంపియన్స్ ట్రోఫీ బరిలో దిగి ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండా ఇంటిబాట పట్టిన రెండో జట్టుగానూ పాకిస్తాన్ నిలిచింది. 2009, 2013 ఎడిషన్లలో ఆస్ట్రేలియా కూడా మూడు మ్యాచ్‌లలో ఒక్కటి గెలవలేదు. వర్షం వల్ల ఓ మ్యాచ్ రద్దు కావడంతో ఇప్పుడు పాక్ మాదిరే వరణుడి వల్ల ఒక్క పాయింట్ సాధించగలిగింది.

**చాంపియన్స్ ట్రోఫీ-2025లో పాకిస్తాన్ ప్రయాణం**

ఫిబ్రవరి 19- కరాచీలో న్యూజిలాండ్ చేతిలో 60 పరుగుల తేడాతో ఓటమి ఫిబ్రవరి 23- దుబాయ్‌లో టీమిండియా చేతిలో ఆరు వికెట్ల తేడాతో ఓటమి ఫిబ్రవరి 27- రావల్పిండిలో బంగ్లాదేశ్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు

**గ్రూప్-'ఎ' పాయింట్ల పట్టిక**

1. న్యూజిలాండ్- ఆడినవవి రెండు- గెలిచినవి రెండు- పాయింట్లు నాలుగు- నెట్ రన్‌రేటు౦0.863(సెమీస్‌కు అర్హత)
2. ఇండియా- ఆడినవవి రెండు- గెలిచినవి రెండు- పాయింట్లు నాలుగు- నెట్ రన్‌రేటు ౦0.647(సెమీస్‌కు అర్హత)
3. బంగ్లాదేశ్- మ్యాచ్‌లు మూడు- ఓడినవి రెండు- ఒకటి రద్దు ఒక పాయింట్- నెట్ రన్‌రేటు-0.443(ఎలిమినేటెడ్)
4. పాకిస్తాన్- మ్యాచ్‌లు మూడు- ఓడినవి రెండు- ఒకటి రద్దు ఒక పాయింట్- నెట్ రన్‌రేటు-1.087 (ఎలిమినేటెడ్).

# రంజీ ట్రోఫీ ఫైనల్.. విదర్భ భారీ స్కోర్.. పోరాడుతున్న కేరళ

రంజీ ట్రోఫీ 2024-25 ఎడిషన్ ఫైనల్లో గతేడాది రన్నరప్ విదర్భ తొలిసారి ఫైనల్‌కు చేరిన కేరళ తలపడుతున్నాయి. విదర్భలోని నాగ్‌పూర్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన కేరళ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. కేరళ ఆహ్వానం మేరకు బ్యాటింగ్‌కు దిగిన విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ (379) చేసింది. యువ ఆటగాడు దనిశ్ మలేవార్ (153) సూపర్ సెంచరీతో కదంతొక్కాడు. స్టార్ ఆటగాడు కరుణ్ నాయర్ (86) అతనికి సహకరించాడు. దురదృష్టవశాత్తు కరుణ్ సెంచరీకి ముందు రనౌటయ్యాడు. విదర్భ ఇన్నింగ్స్‌లో వీరిద్దరు మినహా ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. 11వ నంబర్ ఆటగాడు నచికేత్ భూటే (32) మలేవార్, కరుణ్ నాయర్ తర్వాత టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ధృవ్ షోరే (16), యశ్ ఠాకూర్ (25), కెప్టెన్ అక్షయ్ వాద్కర్ (23), అక్షయ్ కర్నేవార్ (12), హర్ష్ దూబె (12 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేయగా.. పార్థ్ రేఖడే (0), దర్శన్ నల్కండే (1), యశ్ రాథోడ్ (3) పూర్తిగా నిరాశపరిచారు. కేరళ బౌలర్లలో నిదీశ్, ఈడెన్ యాపిల్ తలో 3 వికెట్లు పడగొట్టగా.. బాసిల్ 2, జలజ్ సక్సేనా ఓ వికెట్ దక్కించుకున్నారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన కేరళ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 131 పరుగులు చేసింది. ఓపెనర్లు అక్షయ్ చంద్రన్ (14), రోహన్ కన్నుమ్మల్ (0) నిరాశపర్చగా.. ఆదిత్య సర్వటే (66 నాటౌట్), అహ్మద్ ఇమ్రాన్ (37) సాయంతో కేరళ ఇన్నింగ్స్‌కు జీవం పోశాడు. బాధ్యతాయుతమైన అర్ధ సెంచరీ




చేసిన సర్వటే.. కెప్టెన్ సచిన్ బేబితో (7) కలిసి ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తున్నాడు. విదర్భ బౌలర్లలో దర్శన్ నల్కండే అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 14 పరుగులకే ఇద్దరు కేరళ ఓపెనర్లను పెవిలియన్‌కు పంపాడు. యశ్ ఠాకూర్ క్రీజ్‌లో నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్న ఇమ్రాన్‌ను పెవిలియన్‌కు పంపాడు. కేరళ.. విదర్భ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ఇంకా 248 పరుగులు వెనుకపడి ఉంది. కాగా, విదర్భ సెమీఫైనల్లో ముంబైను చిత్తు చేసి ఫైనల్‌కు చేరగా.. కేరళ గుజరాత్‌పై 2 పరుగుల స్వల్ప తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించి తొలిసారి ఫైనల్‌కు అర్హత సాధించింది.

## స్పోర్ట్స్

### చాంపియన్స్ ట్రోఫీలో ఆస్తికరంగా మారిన సెమీస్ బెర్తులు..!

**టీమిండియాను ఢీకొట్టే జట్టు ఏదీ..?**




చాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్-బీలో పోరు ఆసక్తికరంగా మారింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై ఆఫ్ఘనిస్తాన్ జట్టు విజయం సాధించింది. దాంతో సెమీస్ రేసు ఆసక్తికరంగా మారింది. గ్రూప్-బీ నుంచి ఎలిమినేట్ అయిన తొలి జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. ఆ గ్రూప్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్‌కు ఇంకా సెమీ ఫైనల్ రేసులో ఉన్నాయి. ఇక ఇప్పటికే గ్రూప్-ఏలో సెమీ ఫైనల్స్‌కు రెండు జట్లు చేరుకున్నాయి. భారత్, న్యూజిలాండ్ సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. ఈ రెండు జట్లు గ్రూప్‌లో ఏ స్థానంలో ఉంటాయన్నది క్లారిటీ లేదు. అలాగే, సెమీస్‌లో ఏయే జట్లు పోటీపడుతాయన్నది తేలలేదు. గ్రూప్-ఏ, గ్రూప్-బీలో ఇంకా రెండు మ్యాచులు మిగిలి ఉన్నాయి. గ్రూప్-ఏలో పాయింట్ల పట్టికలో ఎవరు అగ్రస్థానంలో నిలుస్తారో మార్చి 2న తేలనున్నది. ఆ రోజున భారత్-న్యూజిలాండ్ జట్లు పోటీపడనున్నాయి. ఆ మ్యాచ్‌లో గెలిచిన జట్లు గ్రూప్-ఏలో అగ్రస్థానంలో నిలిచి.. సెమీఫైనల్స్‌లో గ్రూప్-బీలో రెండోస్థానంలో ఉన్న జట్టుతో తలపడుతుంది. గ్రూప్-ఏలో రెండోస్థానంలో ఉన్న జట్టు.. గ్రూప్-బీలో అగ్రస్థానంలో ఉన్న జట్టుతో పోటీపడుతుంది. గ్రూప్-ఏలో గురువారం పాకిస్తాన్-బంగ్లాదేశ్ మధ్య మ్యాచ్ జరుగనున్నది. అయితే, మ్యాచ్ కేవలం లాంఛనప్రాయంగా మాత్రమే జరుగనున్నది. ఇప్పటికే రెండుజట్లు చాంపియన్స్ ట్రోఫీ నుంచి ఎలిమినేట్ అయ్యాయి. ఆడిన రెండు మ్యాచుల్లో ఓటమిపాలయ్యాయి. ఇక గ్రూప్-బీలో సమీకరణాలు ఆసక్తికరంగా ఉన్నాయి. చివరి రెండు మ్యాచుల్లో ఒకటి ఆఫ్ఘనిస్తాన్-ఆస్ట్రేలియా మధ్య దక్షిణాఫ్రికా-ఇంగ్లాండ్ మధ్య మరో మ్యాచ్ జరుగనున్నది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా విజయం సాధిస్తే సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఆఫ్ఘనిస్తాన్‌ను ఆస్ట్రేలియా ఓడిస్తే.. ఇంగ్లాండ్‌తో దక్షిణాఫ్రికా మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. అయితే, ఆఫ్ఘనిస్తాన్ ఆస్ట్రేలియాను ఓడిస్తే.. ఆ జట్టు సెమీస్‌కు చేరుతుంది. ఆస్ట్రేలియా సెమీస్ చేరాలంటే.. ఇంగ్లాండ్-సౌతాఫ్రికా మ్యాచ్ ఫలితంపై ఆధారపడి ఉంటుంది. ఇంగ్లాండ్ జట్టు సౌతాఫ్రికాను భారీ తేడాతో ఓడిస్తేనే సాధ్యమవుతుంది. ఆసిస్ రన్‌రేట్ (౦0.475) కంటే.. ప్రొటీస్ జట్టు రన్‌రేట్ (౦2.140) ఎక్కువగా ఉన్నది. గ్రూప్-బీలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు గెలిస్తే.. న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ గెలిస్తే.. రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా.. సెమీస్‌లో ఆస్ట్రేలియాను ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. భారత్ పాయింట్ల పట్టికలో రెండు స్థానంలో నిలిస్తే మాత్రం దక్షిణాఫ్రికాతో తలపడాల్సి ఉంటుంది. మరో వైపు ఆస్ట్రేలియాను ఆఫ్ఘనిస్తాన్ ఓడిస్తే.. దక్షిణాఫ్రికాతో తలపడాల్సి రావొచ్చు. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు ఓడిపోతే మాత్రం.. భారత్ సెమీస్‌లో ఆఫ్ఘనిస్తాన్‌ను ఎదుర్కొంటుంది.. భారత జట్టు న్యూజిలాండ్‌ను ఓడించి.. గ్రూప్-ఏలో అగ్రస్థానంలో ఉంటే.. దక్షిణాఫ్రికా-ఆస్ట్రేలియా ఓడిపోతే.. రెండు జట్లలో ఏ జట్టు రన్‌రేట్ మెరుగ్గా ఉంటుందో చూడాల్సి ఉంటుంది. మెరుగైన రన్‌రేట్ ఉన్న జట్లు మాత్రమే రెండోస్థానంలో నిలిచి సెమీస్‌కు చేరుతాయి.

# నన్నే కాదు నాకు పుట్టబోయే పిల్లల్ని కూడా వదల్లేదు, ఎందుకింత ద్వేషం..



ప్రేమకు కులమతాలతో పట్టింపు లేదు. అది కేవలం హృదయాల్ని తాకుతుంది. మనసుల్ని ఒక్కటి చేస్తుంది. సమాజం విధించిన కట్టుబాట్లను కాదనుకుని మనసు మాట విని పెళ్లి చేసుకున్నవారికి సూటిపోటి మాటలు తప్పడం లేదు. ఈ విషయంలో ఇప్పటికీ విమర్శలు ఎదుర్కొంటునే ఉన్నానంటోంది హీరోయిన్ ప్రియమణి ఈమె 2017లో ప్రియుడు ముస్తఫ రాజ్‌ను పెళ్లి చేసుకుంది. అప్పటి నుంచి ఇప్పటివరకు తనపై ట్రోలింగ్ జరుగుతూనే ఉందని చెప్తోంది. సంతోషాన్ని పంచుకుందామనుకుంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రియమణి మాట్లాడుతూ.. నేను నా సంతోషకర క్షణాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటాను. అలా నా ఎంగేజ్‌మెంట్ విషయాన్ని ఓ రోజు సోషల్ మీడియాలో వెల్లడించాను. విచిత్రంగా చాలామందికి మా జంటపై విపరీతమైన అనుమానాలు పుట్టుకొచ్చాయి. అతడు నన్ను మతం మార్చిడికి ఒత్తిడి తెస్తాడని ఏవేవో ఊహించుకుని మాపై విషం కక్కారు. జనాలు ఎంతదూరం వెళ్లారంటే.. రేపు మాకు పుట్టబోయే పిల్లలు ఐసిస్‌లో చేరతారని కామెంట్లు చేశారు.


**ఇప్పటికీ అంతే..**

నేను సినిమా ఇండస్ట్రీకి చెందిన వ్యక్తిని అయినంతమాత్రాన మీ నోటికి ఏదొస్తే అది అనేస్తారా? అసలు సంబంధం లేని వ్యక్తుల్ని కూడా విమర్శిస్తారా? ఆ ట్రోలింగ్ వల్ల రెండు, మూడు రోజులపాటు నేను మనిషిని కాలేకపోయాను. ఇప్పటికీ నా భర్తతో కలిసి దిగిన ఫోటోను షేర్ చేస్తే చాలు.. పదిలో తొమ్మిది కామెంట్లు మతం లేదా కులం గురించే ఉంటాయి అని చెప్పుకొచ్చింది. ఇకపోతే ప్రియమణి చివరగా ఆఫీసర్ ఆన్ డ్యూటీ అనే మలయాళ సినిమాలో కనిపించింది. ప్రస్తుతం విజయ్ జన నాయగన్ మూవీ చేస్తోంది. అలాగే ద ఫ్యామిలీ మ్యాన్ 3లో నటిస్తోంది.




# సల్మాన్ ఖాన్ 'సికందర్' టీజర్ రిలీజ్

కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'సికందర్' జై హో సినిమా తర్వాత ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబోలో ఈ సినిమా రానుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటికే మూవీ నుంచి గ్లింప్స్‌ను వదిలిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను వదిలింది. "నాన్నమ్మ అతడికి సికందర్ అని పేరు పెట్టింది. తాత ఏమో సంజయ్ అని పెట్టాడు. కానీ ప్రజలు మాత్రం అతడిని రాజాసాబ్ అని పిలుస్తారు అంటూ టీజర్ మొదలైంది. ఈ టీజర్ చూస్తుంటే.. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ టీజర్‌ను మీరు చూసేయండి. ఇక ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుండగా.. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు.



# ఇలాంటి పాత్రల్లో మెప్పిస్తుందా?

పూజా హెగ్డే హీరోయిన్‌గా అరంగేట్రం చేసి దశాబ్దం దాటింది. కానీ ఇన్నేళ్లు గడిచినా ఆమెను ఒక గ్లామర్ హీరోయిన్‌గానే చూస్తున్నారు. ఆమె నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలు చేసింది తక్కువ. 'అరవింద సమేత' లాంటి కొన్ని చిత్రాల్లో మాత్రమే కొంత నటనకు ప్రాధాన్యం లభించింది. అలాంటి పాత్రల్లోనూ ఆమె గ్లామరే హైలైట్ అయింది తప్ప.. నటన గురించి పెద్దగా మాట్లాడుకోలేదు. అందం కోణంలో తప్ప నటన కోసం చూడని కొద్దిమంది హీరోయిన్లలో పూజా ఒకరని చెప్పాలి. అలాంటి హీరోయిన్లను డీగ్లామరస్, పెయిన్ ఫుల్ క్యారెక్టర్లలో చూడడానికి ప్రేక్షకులు ఇష్టపడరు కూడా. గతంలో కాజల్ అగర్వాల్ కూడా ఈ కోవకే చెందేది. ఐతే పూజా కెరీర్లో తొలిసారిగా డీగ్లామరస్ రోల్ చేయబోతోందని.. ఆమెను ఒక షాకింగ్ క్యారెక్టర్లో రాఘవ లారెన్స్ చూపించబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. కాంచన సిరీస్‌లో నాలుగో సినిమా తీయడానికి రాఘవ లారెన్స్ రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. ఇందులో పూజా హెగ్డేను కథానాయికగా ఎంచుకున్నాడు. ఆమె ఈ సినిమాలో చెవిటి-మూగ అమ్మాయిగా కనిపించబోతోందనే వార్త ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పూజా లాంటి గ్లామర్ హీరోయిన్ ఇలాంటి పాత్ర చేయడం ఏంటి అని తన ఫ్యాన్స్ అవాక్కవుతున్నారు.




# జూన్ 20న నాగార్జున కుబేర మూవీ..

నాగార్జున, ధనుశ్ కీలక పాత్రల్లో నటిస్తోన్న చిత్రం కుబేర. ఈ సినిమాకు శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ ఏడాది సంక్రాంతికి ఈ సినిమా రిలీజవుతుందని భావించినా అలా జరగలేదు. ఈ సినిమా రిలీజ్ కోసం నాగార్జున ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కుబేర టీమ్ విడుదల తేదీని ప్రకటించింది. ఈ మేరకు స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో నాగార్జున్, ధనుశ్‌తో పాటు బాలీవుడ్ నటుడు జిమ్ షర్భ్ కూడా ఉన్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ నాగ్ అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. రష్మిక హీరోయిన్‌గా నటిస్తుండడంతో ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com